ANDHRA JYOTI, Vijayawada. Regd No H 943

ఉదయం 122430

Telephone : 4343

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. న.పై.	పోస్టు ద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

శ్రీ విజయదుర్గా డీసెల్ ఇండస్ట్రీస్
(రిజిస్టర్డు) ఫోన్ నం. 376
ఆంధ్రబ్యాంకు బిల్డింగ్స్
గవర్నరుపేట - విజయవాడ - 2.
మా వద్ద డీసెల్ ఇంజన్లు ఎంపులు, ఎలక్ట్రికల్ జనరేటర్స్, అరుగుదల లేని పాత నాణెలు, రీకండీషనింగ్ ఆధునిక యంత్రములపై నూతన పరికరములతో అనుభవము గలవారిచే అతి త్వరితముగా సకాలములో అందించగలవారము.
దేవినేని రంగరావు

సంపుటి 8 :: సంచిక 95 | విజయవాడ, అక్టోబర్ 5, 1967 గురువారం | 6 పేజీలు :: 12 పైసలు

"బెంగాల్ మరొక వియత్నాం కావడానికి సమ్మతించలేను"

ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ స్పష్టీకరణ

తన రాజీనామా నిర్ణయాన్ని మార్చుకునే ప్రసక్తి లేదని వివరణ

అతివాద కమ్యూనిస్టుల విద్రోహ కార్యకలాపాల నిరసన

కలకత్తా అక్టోబర్ 4—

రాజీనామా చేయాలనే తన నిర్ణయం మార్చుకోవడం అసాధ్యమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ ఐక్య సంఘటనలో భాగస్వాములై వున్న కొన్ని పార్టీల ప్రతినిధులకు స్పష్టపరిచినట్లు తెలియవచ్చింది. అతివాద కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలను ఆయన తీవ్రంగా విరసించినట్లు తెలుస్తున్నది.

"మీరు మరొక ముఖ్యమంత్రి కోసం అన్వేషించవలసి వస్తుంది. పశ్చిమ బెంగాల్ మరొక వియత్నాంగా మారడానికి నేను సమ్మతించను" అని ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ స్పష్టపరచారు.

ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి అతివాద కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు పార్టీ, లోక్‌సేవక్ సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.

సాయంత్రం ప్రారంభమైన ఈ సమావేశం నేటి తెల్లవారుజామున వరకు జరిగింది.

"మేము తప్పించుకుందాము" అని మాత్రమే ముఖ్యమంత్రి ఈ సమావేశం అనంతరం పత్రికలవారితో అన్నారు. వివరాలు వెల్లడించడానికి ఇంకా పార్టీల ప్రతినిధులు ఓకే కరించారు.

అతివాద కమ్యూనిస్టుపార్టీలో ఒకవర్గంగా కొనసాగిస్తున్న కార్యకలాపాలను ముఖ్యమంత్రి తీవ్రంగా విమర్శించినట్టు తెలుస్తున్నది. అతివాద కమ్యూనిస్టులలో ఈ వర్గం వారికి చైనాతోను, పాకిస్తాన్‌తోను సంబంధాలున్నాయని, విద్రోహ కార్యకలాపాలకు కొనసాగిస్తున్నారని ముఖ్యమంత్రి ఆరోపించినట్టు తెలియవచ్చింది.

ముఖ్యమంత్రి ప్రసంగించిన తరువాత ఐ.పి. పార్టీల నాయకులుకూడా మాటాడారు. రాజీనామా చేయవద్దని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.



శ్రీ అజయ్ ముఖర్జీ

నేటి సాయంత్రం అతివాద కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు సమావేశమై తన నిర్ణయం గురించి వారికి తెలియజేయవచ్చు.

శ్రీ డాంగే విమర్శ

కమ్యూనిస్టుపార్టీ వైస్‌చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే, పార్టీ మేనిఫెస్టోను శ్రీ భూపేష్ గుప్త నేడు విమానంలో ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. పశ్చిమ బెంగాల్ రాజకీయ పరిణతిని స్వయంగా పరిశీలించడానికి వారు వచ్చారు.

ఢిల్లీనుంచి విమానాశ్రయంలో శ్రీ డాంగే పత్రికలవారితో మాట్లాడుతూ తాము కొత్తగా ఏర్పడిన అధికారాన్ని తిరిగి పొందడానికి నిర్లక్ష్యం చేసినవర్గం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఐక్యసంఘటన ఎటువంటి కొత్త కార్యక్రమాలను, అంటే లాభాలను కాపాడుకోవాలని వారు ప్రయత్నిస్తున్నారని అయితే వారి ప్రయత్నాలు సఫలం కాకపోవచ్చు నని అన్నారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టి సమావేశం

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టి సమావేశం నిన్న జరిగింది. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడానికి వరుసగా రెండురోజులు జరిగిన ఈ సమావేశంలో విముఖత వ్యక్తి పరచారు.

కమ్యూనిస్టుతరి మంత్రివర్గం ఏర్పాటుపై అజయ్ ముఖర్జీతో కాంగ్రెసు నాయకులు జరిపిన సంప్రతింపులు ముగిసినవని తెలుస్తున్నది.

అయితే నూతన పరిణామాలు ఏ జిల్లా లైనా ఏర్పడితే అయినా వర్తించవచ్చునని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ నాయకులు శ్రీ బిజయసింగ్ నహార్ అన్నారు

శ్రీ కామరాజ్ సమర్థన

పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసేతర మంత్రివర్గం ఏర్పాటు కాంగ్రెసు అధ్యక్షులు, పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకులు అనుమతివల్ల గిడించింది.

రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్రాలను, పరికరాలను సప్లయిచేయడాన్ని ఈ కార్పొరేషన్ చేపడుతుందని శ్రీ కామరాజ్ తెలియజేశారు.

ఈ కార్పొరేషన్‌కు అవసరమైన మొత్తం కోటి రూపాయల పెట్టుబడిలో సగం ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం, దేశంలో తయారైన వ్యవసాయ యంత్రాలను పరికరాలను సరాసరి అందజేయడానికి, రాష్ట్రంలో ఎవరైనా సబ్సిడీగాను, ఈ పథకాన్ని అమలుజరుగుతుందని ఆయన చెప్పారు.

ఈ కార్పొరేషన్ పెద్ద మొత్తాలలో ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్లు, మోటార్లు, మరమగ్గాలు, ఇతర పరికరాలను కొనుగోలు చేసి, వాటిని రైతులకు అమ్మకానికిగాని, అద్దెకు కొనుగోలు పద్ధతిలోగాని సప్లయిచేస్తుంది.

ఈ యంత్రాల కొనుగోలుకు మితమైన బ్యాంకు రైతులకు ఋణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికి, రైతులు మార్కెట్టులో నేరుగా చేసిన ప్రతిపాదనను నేడు మాజీ రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ విమర్శించారు.

శ్రీ పాటిల్ ఇక్కడ విలేకరులతో ఇష్టాగోష్ఠి జరుపుతూ శ్రీ నందా తనకు అప్పగించిన అధికారాలను మీరి ప్రవర్తించారన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటి వ్యవస్థలో తీవ్రమైన మార్పులు ప్రవేశపెట్టడం అవసరమని శ్రీ నందా భావించినప్పటికీ, ఆయన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు తన నిపారసులను సమర్పించి వుండవలసిందని, అప్పుడు కాంగ్రెసు వర్కింగ్ కమిటి వాటిని పరిశీలించి తగు కార్యక్రమాన్ని తీసికొని వుండేదని శ్రీ పాటిల్ అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటిల నిర్వహణను పరిశీలించడానికి కాంగ్రెసు అధ్యక్షుడు నియమించిన పరిశీలకులలో ఒకరుగా తాను కూడా ఎన్నికైనానని, ప్రదేశ్ కాంగ్రెసు కమిటిని రద్దుచేసే అధికారాలు పరిశీలకులకు కలవని తాను భావించలేదని శ్రీ పాటిల్ వివరించారు.

శ్రీ నందా సూచించిన చర్య పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయడానికి బదులు మరింత దుర్బలం కావించడానికి తోడ్పడగలదని శ్రీ పాటిల్ అన్నారు.

శ్రీ కామరాజ్‌తో శ్రీ చవాన్ జగ్‌జీవన్‌రామ్‌ల చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 4— కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్, ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేటి ఉదయం కాంగ్రెస అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో కలుసుకొన్నారు

వీరు పశ్చిమ బెంగాల్‌లో తాజాపరిణామాలను గురించి చర్చించినట్టు తెలియవచ్చింది.

గ్వాలియర్ వద్ద వున్న బార్డర్ సెక్యూరిటి ఫోర్స్ అకాడమీని హోంమంత్రి శ్రీ చవాన్ సందర్శించినప్పుడు అక్కడి అధికారులు ఆయనకు పరిచయం చేశారు

మణిపూర్‌లో కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా యునైటెడ్ లెజిస్లేచర్ పార్టికి ఆహ్వానం

ఇంఫాల్ అక్టోబర్ 4—

మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ కోయిరెంగ్ సింగ్ తన మంత్రివర్గం రాజీనామాను నేడు సమర్పించారు

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయ వలసిందిగా మణిపూర్ చీఫ్ కమిషనర్ శ్రీ బాలేశ్వర ప్రసాద్ యునైటెడ్ లెజిస్లేచర్ పార్టీని కోరారు.

శ్రీ కోయిరెంగ్ సింగ్ తన రాజీనామా పేటి వాయంత్రం 3-30 గంటలకు చీఫ్ కమిషనర్ శ్రీ బాలేశ్వర్ ప్రసాద్‌కు సమర్పించారు.

చీఫ్ కమిషనర్ ఆహ్వానంపై యునైటెడ్ లెజిస్లేచర్ లీడర్ నాయకుడు, అసెంబ్లీ స్పీకర్ శ్రీ పలాన్‌టోంబి సింగ్ ఆయనతో 30 నిమిషాలు చర్చలు జరిపారు.

కొత్త మంత్రి వర్గంలో పదుల పేర్లను రేపు చీఫ్ కమిషనర్‌కు తెలియజేయాలని శ్రీ సింగ్ అన్నారు.

చీఫ్ కమిషనర్ శ్రీ పలాన్ టోంబిసింగ్ అక్టోబర్ 6వ తేదిన ఢిల్లీ వెడతారు. తిరిగి 11వ తేదీన ఇంఫాల్ తిరిగివస్తారు.

ఇది ఇలావుండగా రేపు ప్రారంభం కావలసిన అసెంబ్లీ సమావేశం 16వ తేదీ వరకు వాయిదావేయడం జరిగింది.

కోయిరెంగ్ మంత్రివర్గం రాజీనామా చేసిన తర్వాత అధికారాలన్నిటినీ చీఫ్ కమిషనర్ స్వీకరించారు.

తొలి వార్తలు

తమ నివాసంనుంచి తప్పుకొనడానికి మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ కోయిరెంగ్ సింగ్, స్పీకర్ శ్రీ పలాన్ టోంబిసింగ్ సమ్మతించినట్లు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ టి. మణియన్ నేడు వెల్లడించారు.

మణిపూర్ మంత్రివర్గం నేడో రేపో రాజీనామా చేయగలదనికూడ శ్రీ మణియన్ ప్రకటించారు.

కాంగ్రెసు సంస్థ ప్రయోజనాల దృష్ట్యా, దేశ సమైక్యత దృష్ట్యా తమ నివాసంనుంచి తప్పుకొనడానికి ఉభయులు సమ్మతించినట్లు కాంగ్రెసు కార్యదర్శి ప్రకటించారు.

కాంగ్రెసుపార్టీలో ఐక్యత పరిరక్షణకు శ్రీ మణియన్ ఈ ప్రతిపాదనను సూచించగా ఉభయులు అంగీకరించారు. కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టికి రాజీనామాలిచ్చి ప్రతిపక్షంతో చేతులు కలిపినవారిని తిరిగి కాంగ్రెసులోకి చేర్చుకొనడానికి వీలుగా శ్రీ మణియన్ తన ప్రతిపాదనను రూపొందించారు.

స్పీకర్, డిప్యూటి స్పీకర్‌పై కాంగ్రెసు సభ్యులు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకొనగలరని శ్రీ మణియన్ తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ కొయిరెంగ్‌సింగ్ తన మంత్రివర్గం రాజీనామాను నేడో రేపో సమర్పించగలరని కూడా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మణియన్ తెలిపారు. మణిపూరి ముఖ్యమంత్రి, ప్రతిపక్షవర్గానికి మధ్య రాజీ కుదర్చడానికి చేసిన ప్రయత్నాలు సఫలం కావడంతో ఈ చర్య అనివార్యమయి దని ఆయన అన్నారు

ఆస్పత్రులు, పాఠశాలల నిర్మాణం వంటి సాంఘిక సేవాపథకాలను నిర్వహించడానికి నిధులను పేకరించే నిమిత్తం రాఫిల్ డ్రా నడపడానికి మద్రాసు ప్రభుత్వం సంకల్పించింది.

శ్రీనగర్‌లో స్వల్ప సంఘర్షణలు

మంగళవారం కాల్పులలో గాయపడినవారిలో మరిఇద్దరి మృతి

శ్రీనగర్ అక్టోబర్ 4— నిన్న అర్ధరాత్రి కాల్పులలో గాయపడినవారిలో మరి ఇద్దరు మరణించడంతో మృతుల సంఖ్య ఎనిమిదికు పెరిగింది

పడిపోయిన వారి మృత దేహాలను నేటి ఉదయం పెద్ద ఊరేగింపుతో షహీద్ మజార్‌లో శ్మశాన వాటికకు తీసుకొని వెళ్ళారు నేడు నగరంలో పూర్తి హర్తాల్ జరిగినందు రోడ్లపై బస్సులు తిరగలేదు

నగర మధ్యభాగంలో రాళ్ళు రువ్వుకొనడంవంటి స్వల్ప సంఘర్షణలు జరిగినవి కాని పోలీసులు అత్యంత సంయమనతో వ్యవహరించి మందిగుండ్లను చెదరగొట్టారు

తిరిగి కర్ఫ్యూ విధింపు

ఆదివారం సాయంత్రం నేటి మధ్యాహ్నం ఒంటిగంటలమధ్య రేపు ఉదయం 7-00 గంటల వరకు తిరిగి కర్ఫ్యూ విధిస్తూ ఉత్తర్వు జారీచేశారు

ఇండియా శాంతి పరిరక్షణ కృషి

బాన్ సహకారంపై పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి వివరణ

బాన్, అక్టోబరు 4— శాంతి పరిరక్షణకు ఇండియా, పశ్చిమ జర్మనీలు మరింత సమన్వయపూర్వక కృషిని కొనసాగించాలని పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి విల్లీ బ్రాంట్ విన్న నూచించారు.

ఇండియా ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ గౌరవార్థం జరిగిన విందులో ఆయన ప్రసంగిస్తూ అంతర్జాతీయ వ్యవహారాలలో ఇండియా నిర్వహిస్తున్న పాత్రను కొనియాడారు.

శ్రీ లోహియా ఆరోగ్య పరిస్థితి: మెరుగుపడినట్టు డాక్టర్ ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబర్ 4— సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆరోగ్య పరిస్థితి క్రమంగా మెరుగుపడుతున్నట్టు ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టర్లు నేడు ప్రకటించారు.

డాక్టర్ లోహియా ప్రస్తుతం వెలింగ్‌డన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

కేరళలో సూపరింటెండింగ్ ఇంజనీర్ అరెస్టు

సమ్మె సందర్భంగా

కాలికట్, అక్టోబర్ 4— రోడ్లుబంధు, భవనాలాభ (ఉత్తర ప్రాంతం) సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ సి. పి. జోసెఫ్ ఏనాక్షి ఇక్కడ ప్రెసిడెన్సీ డిటెక్టివ్ విభాగం శ్రీంద అరెస్టుచేశారు.

కేరళ ఇంజనీర్ల సమ్మె సందర్భంగా ఈయనను అరెస్టు చేయడం జరిగింది.

మద్రాసులో పోలీసులకు పారిశ్రామిక వివాదాల చట్టం వర్తించదని అక్టోబరు మూడవ తేదీన ఒక కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పినట్టు న్యూఢిల్లీ వార్త.

2.5 లక్షల టన్నుల ధాన్య సేకరణకు సహకార సంస్థలకు అప్పగింత

—ప్రభుత్వ వాణిజ్య సంస్థ నిర్ణయం

(ఆంధ్రజ్యోతి విలేకరి) హైదరాబాద్ అక్టోబర్ 4—

రాష్ట్రంలో 2.5 లక్షల టన్నుల ధాన్య సేకరణను సహకార సంస్థలకు అప్పగించడానికి ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థ నిర్ణయించింది.

ఈ సహకార సంస్థలకు ఆహార వాణిజ్య సంస్థ ఆవసరమైన ఆర్థిక సహాయం చేస్తుంది.

ఆహార వాణిజ్య సంస్థ ప్రాంతీయ మేనేజర్ బ్రిగేడియర్ సయ్యద్ ఎతికలవారితో మాట్లాడుతూ కడపనుండి సహకార సంస్థలు దాదాపు లక్ష టన్నుల మేరకు ధాన్యాన్ని సేకరించినవని తెలియజేశారు.

జహీరాబాద్ మార్కెట్టులో కొనుగోలు ప్రక్రియలోను, మిల్లర్ల నుంచి రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించడంలో ప్రభుత్వ వాణిజ్య సంస్థ అనుభవం గడించినదని ఆయన అన్నారు వచ్చే ఏడాది ఎక్కువ లక్షల టన్నుల మేరకు ధాన్యాన్ని సేకరించగలమని తాము విశ్వసిస్తున్నామని బ్రిగేడియర్ సయ్యద్ తెలియజేశారు.

కడచిన సంవత్సరం రాష్ట్రంలో వ్యాపారానికి 60 కోట్ల రూపాయల మేరకు సెట్టు జరిపి పెట్టినట్లు ఆయన చెప్పారు.

అందువల్ల వచ్చే ఏడాదికూడా అంత పెట్టుబడి అవసరం కాగలదని. ఇందులో ఎట్టిపక్కుల వుండబోవని ఆయన అన్నారు.

ఆహార వాణిజ్య సంస్థ జహీరాబాద్ మార్కెట్టులో తగు ధరలో ధాన్యాన్ని కొనుగోలు చేయగలదని అన్నారు. మిల్లర్లనుంచిగాని వ్యాపారులనుంచిగాని పెద్ద పోటీ కాగలదని తాను భావించడం లేదని బ్రిగేడియర్ సయ్యద్ తెలియజేశారు

పెద్ద మొత్తాలలో కొనుగోలు చేయవలసి వస్తే అవకాశాలు లేవని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థ గిడ్డంగులలో అయిదు లక్షల టన్నుల ధాన్యాన్ని నిల్వ చేయవచ్చునని. అందువల్ల నిల్వలకు సంబంధించిన చిక్కులేమీ లేవని సయ్యద్ వివరించారు. అవసరమైతే కేంద్రం గిడ్డంగులను వినియోగించుకొనవచ్చునని కూడా ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో వ్యవసాయ పారిశ్రామిక సహాయ సంస్థ ఏర్పాటు

కోటి రూపాయల పెట్టుబడితో ప్రభుత్వ రంగంలో స్థాపనకు మంత్రి వర్గం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 4—

ఎంతో కాలంగా ఎదురుచూస్తూవున్న వ్యవసాయ పారిశ్రామిక సహాయ సంస్థను త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పనున్నారు.

రాష్ట్ర మంత్రివర్గం ఇటీవల సమావేశంలో ఈ సహాయక సంస్థను వెంటనే ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

ఇలాంటి కార్పొరేషన్ ఏర్పాటు ఉద్దేశం రెండు సంవత్సరాల క్రితమే రాష్ట్ర ప్రభుత్వానికి కలిగింది. అయితే మంత్రివర్గం లాభదాయకంగా నిర్ణయం చేయలేకపోయింది.

ఈ కార్పొరేషన్ ఏర్పాటు వద్దతికి, పనిచేసే ధానానికి తుదిరూపమిచ్చే నిమిత్తం దానికి సంబంధించిన అధికారుల సమావేశాన్ని ఈ నెల ఎనిమిదవ తేదీన తాను ఏర్పాటుచేసినట్టు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడు విలేకరులతో చెప్పారు.

ఈ సమావేశానికి ఒక సీనియర్ అధికారిని పంపవలసిందిగా తాను కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు మంత్రి వెల్లడించారు.

కొన్ని రాష్ట్రాలలో ఇలాంటి కార్పొరేషన్ల కార్యకలాపాలలో కేంద్రం తగు ఆసక్తి అనుభవాన్ని గడించింది.

రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్రాలను, పరికరాలను సప్లయిచేయడాన్ని ఈ కార్పొరేషన్ చేపడుతుందని వున్నదని శ్రీ తిమ్మారెడ్డి తెలియజేశారు

ఈ కార్పొరేషన్‌కు అవసరమైన మొత్తం కోటి రూపాయల పెట్టుబడిలో సగం ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం, దేశంలో తయారైన వ్యవసాయ యంత్రాలను పరికరాలను సరాసరి అందజేయడానికి, రాష్ట్రంలో ఎవరైనా సబ్సిడీగాను, ఈ పథకాన్ని అమలుజరుగుతుందని ఆయన చెప్పారు.

ఈ కార్పొరేషన్ పెద్ద మొత్తాలలో ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్లు, మోటార్లు, మరమగ్గాలు, ఇతర పరికరాలను కొనుగోలు చేసి, వాటిని రైతులకు అమ్మకానికిగాని, అద్దెకు కొనుగోలు పద్ధతిలోగాని సప్లయిచేస్తుంది.

ఈ యంత్రాల కొనుగోలుకు మితమైన బ్యాంకు రైతులకు ఋణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికి, రైతులు మార్కెట్టులో నేరుగా చేసిన ప్రతిపాదనను నేడు మాజీ రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ విమర్శించారు.

శ్రీ పాటిల్ విమర్శ

మద్రాసు, అక్టోబర్ 4—పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ రద్దుకు శ్రీ జి.ఎల్. నందా చేసిన ప్రతిపాదనను నేడు మాజీ రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ విమర్శించారు.

శ్రీ పాటిల్ ఇక్కడ విలేకరులతో ఇష్టాగోష్ఠి జరుపుతూ శ్రీ నందా తనకు అప్పగించిన అధికారాలను మీరి ప్రవర్తించారన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటి వ్యవస్థలో తీవ్రమైన మార్పులు ప్రవేశపెట్టడం అవసరమని శ్రీ నందా భావించినప్పటికీ, ఆయన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు తన నిపారసులను సమర్పించి వుండవలసిందని, అప్పుడు కాంగ్రెసు వర్కింగ్ కమిటి వాటిని పరిశీలించి తగు కార్యక్రమాన్ని తీసికొని వుండేదని శ్రీ పాటిల్ అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటిల నిర్వహణను పరిశీలించడానికి కాంగ్రెసు అధ్యక్షుడు నియమించిన పరిశీలకులలో ఒకరుగా తాను కూడా ఎన్నికైనానని, ప్రదేశ్ కాంగ్రెసు కమిటిని రద్దుచేసే అధికారాలు పరిశీలకులకు కలవని తాను భావించలేదని శ్రీ పాటిల్ వివరించారు.

శ్రీ నందా సూచించిన చర్య పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయడానికి బదులు మరింత దుర్బలం కావించడానికి తోడ్పడగలదని శ్రీ పాటిల్ అన్నారు.

ప్రతి ఉత్పత్తిదారులకు తోడ్పడే యోచన

రాష్ట్రప్రభుత్వం ప్రతి ఉత్పత్తిదారులకు ఇతోధిక లాభాలు సమకూర్చే ఉద్దేశ్యంతో జిన్నింగ్, ప్రెస్సింగ్‌మిల్స్‌ను నెలకొల్పి రాష్ట్రంలో ప్రతి నందీచేవారికి తోడ్పడాలని భావిస్తున్నదని శ్రీ తిమ్మారెడ్డి వెల్లడించారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నందించే పత్తి కిలోగ్రాము రు 1.00 పైసలకు కొని, దానిని పీకి, ప్రెస్‌చేసి దేశంలోని వివిధ మిల్లులకు దాదాపు కిలోగ్రాము రు 2.15 లకు అందజేస్తున్నారని ఆయన చెప్పారు.

ప్రతి కొనుగోలు ధర హెచ్చింపు సమస్య

ప్రతి కొనుగోలు ధరను పెంచే సమస్యను గురించి గత రాత్రి తాను కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించినట్లు శ్రీ తిమ్మారెడ్డి వెల్లడించారు.

జిన్నింగ్, ప్రెస్సింగ్ మిల్స్‌ను ఏర్పాటు చేసే ఎకరంలో ఈ ధర రు కిలోగ్రాములకు రెండు రూపాయలకు పెంచవచ్చునని మాకు ఎదురు జరిగింది

ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతి సంవత్సరం నాలుగుకోట్ల రూపాయల విలువచేసే ప్రతిపత్తి ఉత్పత్తి చేస్తున్నట్టు మంత్రి తెలియజేశారు

మంచి ధరవుంటే వరి ఎంత తక్కువ

(మిగతా 3వ పేజీలో



1967 అక్టోబర్ 5 గురువారం
శ్రీ పరంగనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ విదియ
విదియ: రా॥ 9_5 చిత్త: పు॥ 12_36
వర్జ్యం: సా॥ 5_49 నుంచి 7_18 వరకు

1967 అక్టోబర్ 6 శుక్రవారం
శ్రీ పరంగనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ తదియ
తదియ రా॥ 6_52 స్వాతి: పు॥ 10_57
వర్జ్యం: సా॥ 4_11 నుంచి 5_40 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

"శ్రీ గాంధి చరిత మానస్"?

తులసీదాసు రచించిన "శ్రీరామ చరిత మానస్" హిందీలో సుప్రసిద్ధ కావ్యం. దీన్ని పోలిన మరొక కావ్యం "శ్రీ గాంధి చరిత మానస్" హిందీలో అవతరించ మన్నదా?

గాంధి జీవిత చరితను తులసీదాసు రామాయణం పద్ధతిలో కావ్యంగా ఎవరైనా వ్రాస్తే పదివేల రూపాయల బహుమతి ఇవ్వ గలమని బీహారు గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రకటించారు. కావ్యరచనకు ఒక ఏడాది గడువిచ్చారు.

బీహారు ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హాతో సంప్రతించిన తర్వాతనే తాను ఈ ప్రకటన చేశానని శ్రీ అయ్యంగార్ తెలిపారు. అంటే ఈ బహుమతికి ప్రభుత్వ సహాయం వుంటుం దన్నమాట. మా మట్టుకు మాకు ఈ ఆలోచన హర్షించదగిందిగా కనబడడం లేదు.

తులసీ రామాయణం భక్తి ప్రధానమైన కావ్యం. శ్రీరాముడు సాక్షాద్భగవంతుడుగా, భక్తజన చింతామణిగా, ఆరాధనీయుడుగా చిత్రించిన కావ్యం. దాని మంచి చెడ్డల తూలికి మేము పోవడం లేదు.

కాని, ఆ కావ్యం ఫక్కీలో గాంధీజీ జీవిత చరిత్రను రచించడమంటే ఏమిటి? గాంధీజీని కూడా భగవదంశ సంభూతుడుగానో, భగవదవతారంగానో చిత్రించడమేనా? ఆయన పట్ల భగవంతునిపై వలె కేవల భక్తిభావాన్ని పెంపొందించడమేనా?

ఇదే అయితే, మేము అట్టి కావ్యరచనను హర్షించలేము. గాంధీజీ మా దృష్టిలో మానవాతీతుడు కారు. ఆయన అందరివలెనే సామాన్య మానవుడుగానే జన్మించారు. సామాన్య మానవులలో కనబడే దైహిక, మానసిక దౌర్బల్యాలెన్నో ఆయనలోను వుండేవి. అయితే, ఆయన వాటికి తరుచు సిగ్గిలుతూ వుండేవారు. వాటిని తొలగించుకొనడానికి ఆయన కఠోర సాధన చేశారు. ఆయన తన జీవితాని కొక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకున్నారు. అది నైతిక నైర్మల్యం. దాన్ని సాధించడానికే ఆయన తన జీవితాన్ని వెచ్చించారు. ఆయన జీవిత రంగం అతి విస్తృతమైనది దేశ స్వాతంత్ర్య సాధనా కృషి దానిలో ఒక ముఖ్యభాగం కావచ్చు. కాని, ఆయన సాధన బహుముఖంగా విస్తరించింది. అన్ని విధాల సాధనలోను ఆయన అన్వేషించింది ఉత్తమోత్తమ మానవ ధర్మాన్ని. దానికి సంబంధించిన సత్యాన్ని. అందువల్లనే ఆయన తన జీవిత చరిత్రకు "ది స్టోరీ ఆఫ్ మై ఎక్స్‌పెరిమెంట్స్ విత్ ట్రూత్" (సత్యంతో నేను చేసిన ప్రయోగాల కథ) అని పేరుపెట్టారు.

ఇంతకు, మేము చెప్పగోరింది ఒకటే. గాంధీజీలో ఉత్తమ మానవ లక్షణా లనేకం రాశీభూతమై వుండవచ్చు తప్ప, ఆయన మానవాతీతుడు కారు; భగవదవతారం అంత కన్న కారు. ఆ విధంగా తనను అవతారపురుషుడుగా పరిగణించడానికి జరిగిన ప్రయత్నాలన్నిటిని ఆయన నిరసించారు. ఒకటి రెండు చోట్ల ఆయనకు ఆలయాలు నిర్మించడానికి ఆయన జీవిత కాలంలోనే ఆలోచనలు జరిగితే, వాటిని ఆయన ఖండించారు కూడా.

ఇందువల గాంధీజీపట్ల విగ్రహారాధనను పోలిన మానసిక దృక్పథం ఎక్కడ పొడచూపినా దాన్ని మనం సయితం ఖండించవలసిందే. ఆయన సామాన్యమానవుడుగా జన్మించి ఉత్తమ మానవత్వాన్ని స్వీయసాధన చేత అందుకోగలిగారు. మానవులందరు సామాను లుగానే జన్మిస్తారు కనుక, ఎవరైనా ఆయన వలె ఉత్తమ మానవ స్థితిని నైతిక నైర్మల్యాన్ని స్వయం కృషివల్ల సాధించగలరన్నదే ఆయన జీవితంనుంచి మనం నేర్చుకోదగిన అంశం. ఆయనను భగవత్స్వరూపుడుగా భావిస్తే ఆయన మనకు అతీతుడుగా రవిపించక మానరు; ఆయన జీవితం నుంచి నేర్చుకోదగినదే మనకు మిగలదు దేవుని విగ్రహానికొక నమస్కారం పెడితే మొక్కు తీరిపోతుందనే భ్రమలో చాల మంది వుంటారు గాంధీజీని దైవసమానుడుగా భావిస్తే ఆయన పట్ల కూడా అదే విధమైన భ్రమ కలగక తప్పదు. ఆయనను పూజిస్తే సరిపోతుందని, ఆయనవలె ఏ కఠోర సాధన, త్యాగం చేయనక్కరలేదని ఒక అనుచిత దృక్పథం ప్రబలతుంది.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రకటించిన గాంధి జీవితకావ్యం—తులసీరామాయణాన్ని పోలినది—గాంధీజీని శ్రీరామునివలె అవతార పురుషుడుగా చేయదలిచే అది గాంధీజీకి అన్యాయం చేయడమే కాగలదు.

సాగర్ ఆయకట్టు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి కావడం మాతమే చాలదు. దాని ఫలితాలు త్వరితంగా మన అనుభవానికి రావాలి.

కనీసం నిర్మాణం పట్ల చూపుతున్నంత శ్రద్ధ ప్రాజెక్టు క్రింది ఆయకట్టు అభివృద్ధిపై కూడా చూపించాలి. లేకపోతే ప్రాజెక్టు నిర్మించుకున్న ప్రయోజనం ఏముంది?

కొంతకాలం క్రిందట అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్‌వారు నాగార్జునసాగర్ ఆయకట్టు అభివృద్ధి కార్యక్రమం చురుకుగా జరగడం లేదని. తాము మంజూరు చేసిన ఋణాలు సద్వినియోగం కావడం లేదని విమర్శించారు. అయితే, ఇప్పుడు ఈ కార్యక్రమం జరుగుతున్న తీరుపట్ల ఆ కార్పొరేషన్ సంతృప్తి ప్రకటించిందట.

ఇప్పటికి ఆయకటు అభివృద్ధి నిమిత్తం అయిదున్నర కోట్ల రూపాయల ధనం రైతులకు ఋణంగా ఇవ్వబడిందని, ఈ ఏడాది ఆఖరికి మొత్తం ఏడుకోట్ల రూపాయలు ఋణంగా రైతులకు అందుతుందని రాష్ట్ర మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి మొన్న తెలియజేశారు. దీన్ని బట్టి రైతుల కిస్తున్న ఋణం ఆయకటు అభివృద్ధికి సద్వినియోగ మౌతున్నదనే అనుకోవాలి.

అయితే, ఒకవంక అయకట్టు సిద్ధమౌతుండగా దానికి నీరందజేయడంలో జాప్యం జరుగుతున్నదా? ఇప్పటికి సుమారు ఆరులక్షల ఎకరాలకు నీరు పారించగల విధంగా ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పటికి, ఇంతవరకు 190 వేల ఎకరాలకు మాత్రమే ఇరిగేషన్ సౌకర్యం కలిగినట్టు మంత్రి తెలియజేశారు. ఈ ఏడాది ఆఖరికి మూడులక్షల ఎకరాలకు నీరు అందగలదట వచ్చే ఏడాదికిగాని అనుకున్న మొత్తం భూమికి నీరు అందబోదు.

ఇప్పటికి నీరు అందిన 190 వేల ఎకరాలలో కూడా పరిసాగు జరిగే భూమి 50 వేల ఎకరాలే మిగతాది మెట్టపంట క్రిందనే వున్నది

నాగార్జునసాగర్ క్రింద ఆయకట్టుమొత్తం పరిసాగుకు ఉద్దేశించింది కానప్పటికి, ఎక్కువ భూమిలో పరిని పండించినప్పుడే ప్రాజెక్టు నిర్మించుకున్న ఫలితం దక్కుతుంది. ఎరి ఎక్కువ పండించినప్పుడే దేశంలో ఆహారం కొరతను తీర్చడం సాధ్యం. లేనప్పుడు ఇంత భారీ ప్రాజెక్టే అనవసరం. ఈ దృష్టితోనే ఆయకట్టు అభివృద్ధి కార్యక్రమం చురుకుగా జరగవలసివుంది.

మద్యనిషేధ ప్రార్థనలు

ఆంగ్ల కవి టెన్నిసన్ ఒక కావ్యంలో కింగ్ ఆర్థర్ చేత అనిపిస్తాడు:

More things are wrought by prayer
Than this world dreams of

"లోకులు ఊహిస్తున్న దానికంటె ఎక్కువ మహత్కార్యాలే ప్రార్థనవల్ల సమకూరుతాయి" అని అర్థం.

ఈ సూక్తిపై డాక్టర్ జీవరాజ్ మెహతా గారికి ఎంత నమ్మకమో! మహారాష్ట్రలో మద్యనిషేధాన్ని సడలించగోరుతున్న ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ హృదయ పరివర్తన కోసం ఆయన మొన్న ప్రార్థనలు జరిపారట.

మద్యనిషేధాని యథాతథంగా వుంచడం ధర్మమని శ్రీ మెహతా భావిస్తున్నంత గాఢంగాను, దాన్ని రద్దుచేయడం భావ్యమని భావించేవారు కూడా వుండవచ్చు.

అటువంటివారు శ్రీ వి. పి. నాయక్ సంకల్పం మారకూడదని ప్రార్థనలు చేయడం మొదలు పెడితే ఏమవుతుందో? శ్రీ నాయక్ హృదయం ఎవరి ప్రార్థనలను మన్నిస్తుందో?

అసలు తమ ప్రార్థనకు అంతశక్తి కలదని మ్మతున్న డాక్టర్ మెహతా ఏకంగా త్రాగుబోతుల హృదయ పరివర్తన కోసమే ప్రార్థనలు చేయవచ్చు కదా?

రాజస్థాన్ రాజకీయాలు

ప్రతిపక్షాల కొత్త ఎత్తుగడలు

అధికారపక్షమైన కాంగ్రెస్‌తో బలాబలాలు తేల్చుకొనడానికి రాజస్థాన్‌లోని ప్రతిపక్షాలు తిరిగి సమీక్షతమౌతున్నాయి.

ఈ సందర్భంలో రాజస్థాన్ ప్రతిపక్షాలు కొత్త ప్రతిపక్ష నాయకునికోసం అన్వేషిస్తున్నాయి. ఎన్నికలు కాగానే సంయుక్త దళ్ నాయకుడుగా ఎన్నికైన డుంగర్‌పూర్ మహారాజా మహారావల్ లక్ష్మణ్‌సింగ్ తనను అసెంబ్లీ స్వతంత్రపార్టీ నాయకునిగా మార్చమే గుర్తింపు వలసిందిగా ఇటీవల స్పీకర్‌ను కోరారు

ఆ తరువాత జనసంఘం నాయకుడు శ్రీ భైరన్‌సింగ్ షెఖావత్ కూడా జనసంఘానికి అసెంబ్లీలో ప్రతిపక్షంలో ఒకటిగా గుర్తింపు పొందాలని ప్రయత్నించాడు

ఇందువల్ల, ప్రతిపక్షమైన సంయుక్త దళ్‌లోని రెండు ముఖ్యమైన, పార్టీల మధ్య విభేదాలు మరింత తీవ్రమైనాయి.

ఇప్పుడు కొత్త నాయకునిలో ప్రతిపక్షాన్ని కూడదీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి కొత్త నాయకునిగా బికనీర్ మహారాజాకర్ణిసింగ్‌పేరు వినిపిస్తున్నది. జనసంఘం నాయకుడు శ్రీ షెఖావత్ ఎన్నికలకు పూర్వం సుఖాడియా మంత్రి వర్గంలో మంత్రి శ్రీ కుంభరామ్ ఆర్య (ప్రస్తుతం జనతా పార్టీ నాయకుడు) ఈ కొత్త ప్రయత్నాలకి కారకుడు.

మామ స్థానంలో అల్లుడు ?

బికనీర్ మహారాజా మంచి వ్రతా కారుడు, అయన మహారావల్ లక్ష్మణ్‌సింగ్ అల్లుడే అందువల్ల కాంగ్రెసేతర ప్రతిపక్షాలు ఆయన నాయకత్వం వహిస్తే స్వతంత్రపార్టీ నాయకుడైన శ్రీ లక్ష్మణ్ సింగ్‌కు అభ్యంతరం వుండకపోవచ్చునని తక్కినవారు ఊహిస్తున్నారు. శ్రీ కర్ణిసింగ్ పదిహేను సంవత్సరాలుగా పార్లమెంటులో ఇండిపెండెంటుపక్షానికి ఆయనకు ప్రజాస్వామిక సోషలిజంలో విశ్వాసం కలదు అందువల్ల, ఎనిమిది మంది కాంగ్రెసేతర శాసనసభ్యులుగల ఎస్ ఎస్ పి. ఒకేఒక శాసనసభ్యుడుగల కమ్యూనిస్టుపార్టి ఆయన నాయకత్వానికి అంగీకరించవచ్చునని ప్రతిపక్షాల రాజకీయవేత్తలు ఆశిస్తున్నారు

జనరల్ ఎన్నికల అనంతరం మొదట కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడకుండా విరోధించడానికి ప్రయత్నించి విఫలమైన ప్రతిపక్షాలు ఇటీవల రాజస్థాన్‌లో కాంగ్రెసు మంత్రివర్గ విస్తరణకోసం నిరీక్షించాయి మంత్రివర్గ విస్తరణ జరగితే కాంగ్రెసుపార్టీలో చీలికలు ఏర్పడగలవని ప్రతిపక్షాలవారు ఆశించారు. అప్పుడు తమ అదృష్టాన్ని తాముపరీక్షించుకోవచ్చునని వీరి ఆశ.

కాని, మంత్రివర్గ విస్తరణ జరిగినా, ప్రతిపక్షం ఆశలు అడియాసలైనాయి. 31 మంది మంత్రులు

శ్రీ
అర్. కె. మిశ్రా

అయిదుగురు పార్లమెంటరీ కార్యదర్శులు గల ఈ మంత్రివర్గం ముఖ్యమంత్రి సుఖాడియా పరిస్థితిని మరింత బలపరచింది.

తన పార్టీ నుంచి వేటు పిరాయించేవారు కొందరు వుండవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా అంగీకరిస్తున్నప్పటికి తన మంత్రివర్గాన్ని పడగొట్టగల స్థోమత ప్రతిపక్షాలకు రాదని అయన విశ్వసిస్తున్నాడు, 184 మంది సభ్యులు గల రాజస్థాన్ అసెంబ్లీలో కాంగ్రెసు పార్టి బలం 105, ఇంతేకాక, కనీసం డజను మంది ప్రతిపక్ష సభ్యులు తాము కాంగ్రెసులో చేరాలమని తెలియజేస్తున్నట్టు రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

ఇప్పుడు ప్రతిపక్షాలను ఎదుర్కొంటున్న తీవ్ర సమస్య ఏమంటే, తమనుంచి పట్టులు ఇంకా చేజారిపోకుండా చూడ్డం, వారు అలా చేయాలిగితే వచ్చే జనవరిలో అసెంబ్లీ సమావేశం జరిగినప్పుడు వారు కాంగ్రెసుతో బలాబలాలు తేల్చుకోగలరు.

కాంగ్రెసు ప్రభుత్వాన్ని వెనక్కి పడగొట్టాలన్న వుద్దేశంతో కాక, మనోవిభ్రాంతి కొల్పోతున్న ఎతిఎక్ శాసనసభ్యులలో దాన్ని పూరించడానికే బికనీర్ మహారాజాను నాయకుని చేయాలనే ప్రతిపాదన పరిగణింపబడుతున్నది. కొత్త నాయకుడు వచ్చే, ప్రతిపక్షాల శాసనసభ్యులలో కొంత ఉత్సాహం కలగవచ్చు.

డాక్టర్ కర్ణిసింగ్ ఈ మధ్య సుఖాడియాతో సమాధానానికి రావడానికి ప్రయత్నించాడు ప్రీవీ పర్సుల రద్దు ప్రతిపాదనను శ్రీ సుఖాడియా బాహాటంగా వ్యతిరేకిస్తూ తాను రాష్ట్ర రాజకీయాలనుంచి తప్పుకోగలనని అయన సుఖాడియాతో చెప్పాడు.

అయితే అయనతో ఒప్పందానికి రావడానికి సుఖాడియా అంగీకరించలేదు. అలాంటి వివాదాస్పద సమస్యలను మాజీ సంస్థానాధీశులు ప్రభుత్వం ముఖాముఖి చర్చలలో పరిష్కరించుకోవడం మంచిదని శ్రీ సుఖాడియా బికనీర్ మహారాజాతో చెప్పాడు.

పోతే, జనసంఘ నాయకుడు శ్రీ కుంభరామ్ ఆర్యతక్షణ లక్ష్యమేమంటే, బికనీర్ సంస్థానంలో తాను కోల్పోయిన పలుకుబడిని తిరిగి సంపాదించడమే. ఆ సంస్థానంలో ఒకప్పుడు శ్రీ ఆల్వ పోలీసు అధికారుగా పనిచేశాడు, ఇంత కాలంగా అయన బికనీర్ మహారాజాకు వ్యతిరేకంగా పుంటూవచ్చాడు. శ్రీ ఆర్యపట్ల తనకుగల ప్రాతికూల్యం వల్లనే బికనీర్ మహారాజా శ్రీ సుఖాడియా పట్ల నానాభూతి చూపించగలగుతున్నారు.

మొన్నటి ఎన్నికలలో బికనీర్ మహారాజా అయా అభ్యర్థుల యోగ్యతార్హతలను బట్టి కొన్ని చోట్ల కాంగ్రెసు వారిని, మరికొన్ని చోట్ల ప్రతిపక్షాలను బలపరుస్తూ వచ్చారు. ఎన్నికలతరువాత కాంగ్రెసు అనుకూలమైన తన తాటస్థ్యాన్ని అయన వదిలిపెట్టారు.

బికనీర్‌రాజా ఇప్పుడు ప్రతిపక్షాలతో బాహాటంగా చేరుతున్నట్టు గ్రహించిన శ్రీ సుఖాడియా అయనను వ్యతిరేకించరాదనే నిర్ణయాన్ని విడనాడాడు. కడచిన రెండు జనరల్ ఎన్నికలలోను కాంగ్రెసు బికనీర్ రాజాను పోటీగా ఎవ్వరిని నిలబెట్టలేదు. భవిష్యత్తులో ఈ విధానం మారవచ్చు.

రాజస్థాన్‌లో కాంగ్రెసు మంత్రివర్గాన్ని ప్రతిపక్షాలు పడగొట్టినా, పడగొట్టలేకపోయినా, మహారాజా కర్ణిసింగ్ ఇకముందు ప్రముఖపాత్ర వహించవచ్చు.

అస్పృశ్యత, మద్యనిషేధం — గాంధీజీ చెప్పిన సలహాలు

త్రాగుడు దుర్గుణం మాత్రమే కాదు. అది ఒక ఏడమైన అలవాటు. త్రాగుడు మానడం వీలైనట్టయితే దాన్ని సంకోచంతో మానేవారు చాలామంది వున్నారు. మద్యాన్ని తమకు దూరంచేసి, తమలో ఆ కోరిక కలగకుండా చేయమని అడిగిన వారు కొందరుండేవారు నాకు తెలుసు. వారు కోరిన ప్రకారమే దాన్ని వారిముందు దూరంచేసి నప్పటికి వారు మాటుమాటుగా దాన్ని తాగడానే నెరుగుదును. జబ్బుమనిషులను లజ్జ నుంచి బయటపడేటట్టుగా, వారు తమను తాము రక్షించుకునేటట్టు మనం సహాయపడాలి.

త్రాగుడు, మందులు ఈ రెండు దుర్గుణాలు మలేరియావంటి వాటివలన కలిగే చెడ్డవు కంటె ఇవి చాలా ప్రమాదకరమైనవి. మలేరియా వంటి వాటివలన ఒక్క శరీరం మాత్రమే చెడిపోతుంది. త్రాగుడు, మందుల వలన శరీరం మాత్రమే కాకుండా ఆత్మ కూడా నాశనమౌతుంది.

భారత దేశం దారిద్ర్యంతో బాధపడడానికైన సమ్మతించ గలుగుదుము కాని మన మధ్య వందలాది తాగుబోతులుండటం నేను సహించలేను. దేశంలో మద్యనిషేధ అమలు జరగడాని కోసమని నేను దేశ విద్యావంతమైందిగా వుండటానికై నా యత్నిస్తాను.

త్రాగుడుకు అలవాటుపడ్డ దేశం సర్వనాశన మవటం తప్ప మరేమీ కలుగదు. ఈ అలవాటు వలన స్త్రీపుత్రాదులు నాశనమైనట్టు చరిత్రను బట్టి తెలుస్తుంది. రోమ్ ఎతినాశికి గల కారణాలలో ఇదొకటి.

త్రాగుడు అలవాటు మానవుని ఆత్మ నాశనానికి కారణమౌతుంది. భార్య, తల్లి, సోదరి అన్న పిదపకూడా చూపలేనట్టుగా అతడిని జంతువుగా తయారు చేస్తుంది. మద్యం ప్రభావంలో ఈ విధమైన కూడా మరచినవారిని నేను చూశాను.

మద్యపాన నిషేధం

నిర్బంధంగా మద్యపానాన్ని అమలు పర్చగా వి. మద్యాన్ని సేవించతలచేవారికి తగు సౌకర్యాలు కలుగచేయాలన్న ఈ వాదంతో మనం మోసపోరాదు ప్రజల దుర్గుణాలను ప్రభుత్వం సౌకర్యాలు సమకూర్చడు.

అభ్యాతికి పాలైన గృహాలకు మనం లైసెన్సులు మంజూరు చేయలేము దొంగలు దొంగవృత్తిని అనుసరించడానికి మనం సౌకర్యాలు కలుగచేయలేము. త్రాగుడు, దొంగతనం కంటెను. ఆ మాటకొస్తే వ్యభిచారం కంటెకూడా దుష్టమైంది. త్రాగిన వాళ్ళే బరచు వ్యభిచారానికి, దొంగతనానికి ఒడికట్టుతుండడం లేదా?

మద్యపాన నిషేధం వల్ల కలిగే లాభనష్టాలను తేలికగా చేసుకుంటే లాభాలు నష్టాలకుమించి ఎక్కువగానే వుంటాయనడంలో నా కెట్టి సందేహమూ లేదు

కొంటబ్రిటిష్ అదాయాన్ని ఎట్టి అనుమానం. అలస్యం లేకుండా త్యాగం చేయక తప్పదు. ఈ అదాయం నష్టమౌతుందనే భావంవలన ఎంతో అవసరమైన ఈ సంస్కరణ అమలుకు అంతరాయం కలగరాదు.

అస్పృశ్యత

నేను తిరిగి జన్మించాలని కోరుకోను, అదే జరిగితే అస్పృశ్యులుగానే నేను జన్మించాలి. అస్పృశ్యుల దుఃఖాలు, బాధలు, వారికి కలిగే దూషణ తిరస్కారాలు మొదలైనవి ఎంచుకొని అదుర్దరస్థితినుంచి వారికి విముక్తి కలిగించటానికి ప్రయత్నించేందుకై నేను అస్పృశ్యుడుగానే జన్మించాలి, కాబట్టి నాకు పునర్జన్మ అంటూవుంటే, బ్రాహ్మణుడు, క్షత్రియుడు, వైశ్యుడు కాకుండా అతి శూద్రుడుగానే జన్మించాలని నేను ప్రార్థిస్తున్నాను.

నాకు నా భార్యతో వివాహం కాకముందు నుం. నేను అస్పృశ్యత నివారణకు కృషి ప్రారంభించాను. భార్యతో కలిసి వుండడమో. ఈ రెంటిలో ఏదో ఒకటి ఎన్నుకోవలసిన ఎరిసితి మా సమక్షి జీవితంలో రెండు సందర్భాలలో ఏర్పడింది. అస్పృశ్యులతో కలిసి పనిచేయడానికే నేను ఎన్నుకునేవాడిని. అయితే నా భార్యవలనను, అనంతరం ఎరిసితి తప్పిపోయింది. ఇందు నా భార్యకు కృతజ్ఞత చెప్పాలి. నా ఆశయంలో నాకుటుంబం కూడా అడ్డే. అనేక మంది అస్పృశ్యులున్నారు.

నాకు ప్రజలపై ప్రేమాభిమానాలు వుండడంవల్లనే, ఈ అస్పృశ్యతా సమస్య నా జీవితారంభంలోనే నాకు ఎదురైంది. ఈ విల్లవాదివితాకరాదు అతడు అంటరాని వాడు." అన్నది మా అమ్మ.

"ఎందుకని? వెంటనే ప్రశ్నించాను, ఆ క్షణం నుంచే నా తిరుగుబాటు ప్రారంభమైంది.

ప్రజలలో నూటికి బదువంతుల మందిని శాశ్వతంగా బానిసత్వంలో వుంచి, ఆ తీయ సంస్కృతివల్ల సమకూరే ఫలాలను బట్టి పూర్వకంగా వారికి లేకుండా చేసినట్టయితే. "స్వరాజ్యమే" అర్థరహితమవుతుంది. ఈ ఉద్యమంలో మనం భగవంతుని సహాయాన్ని అర్థిస్తున్నాము. అంటే, అయన సృష్టించిన వారిలో కొందరికి మనం మానవ హక్కులనే తిరస్కరిస్తున్నాము. మనం ఈ విధంగా అమానుషంగా ప్రవర్తిస్తూ, మనపట్ల ఇతరులు అమానుషంగా ప్రవర్తించరని భగవంతునకు ఎలా విన్నవించుతో గలుగుతాము? మతం పేరిట మానవుని హింసించడం మూర్ఖత్వం తప్ప మరొకటి కాదు.

హిందూమతాన్ని సంస్కరించడానికి, దానిని సజీవంగా రక్షించడానికి అస్పృశ్యతా నివారణ చాలా ముఖ్యమైంది. అస్పృశ్యతా నివారణ అన్నది ఆధ్యాత్మిక విధానం. అస్పృశ్యత పునర్జన్మ అయితే హిందూమతం నశించాల్సిందే

అస్పృశ్యతా నివారణ కోసం పోరాడడంలో, ఆ పోరాటానికి నేను అంకితమై పోవడంలో నాకు సంశయం ఒక్కటే. మానవులలో పూర్తిమార్పు రావాలన్నదేఅది. అది నా కలకావచ్చు. అయితే, నా మాటలకు అది అలాతోచదు, రోమారోలా చెప్పినట్టుగా విజయమన్నది జయాన్ని పొందిందంలో లేదు. దాని కోసం నిరంతరం పాటుపడడంలోనే వుంది."

అస్పృశ్యత, మద్యనిషేధం — గాంధీజీ చెప్పిన సలహాలు

"దేశాభ్యుదయానికి రైతుల అభివృద్ధి ప్రధానం"

డాక్టర్ కె. ఎల్. రావు వివరణ

విజయవాడ, అక్టోబర్ 4 — భారతదేశం ఇంత వెనుకబడివుండడానికి కారణం మన గ్రామాల క్షీణదశయేనని ఆ రోజుల్లోనే మహాత్మా గాంధి చాలా దూరదృష్టితో అలోచించి చెప్పారని. అందుకని ఈ క్షీణదశను అరికట్టి గ్రామజీవనాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నించడమే ప్రతి భారతీయుని ఎతను కర్తవ్యమని 1936 లో ఒక సందర్భంలో గాంధీజీ అన్నారని కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తన్న వివరించారు.

"కిసాన్ - గాంధీజీ" అనే విషయంపై రేడియోలో ప్రసంగిస్తూ డాక్టర్ రావు పట్టణ జీవితంలో మానవుడు ఏ సుఖ సంతోషాలు పొంద గలుగుతాడో, గ్రామ జీవితం కూడా దానికి సమానంగా వృద్ధి చెందాలని గాంధీజీ ఆశయమని అయన అన్నారు.

దేశ పౌభాగ్యంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న మన గ్రామాలకు విద్యావసర వస్తువులు సమయానికి అందించలేక పోవడం వల్లనే మన దేశపు ఆహారస్థితి ఈ దశకు దిగజారిందని చెప్పడానికేమీ సందేహం లేదని అయన చెప్పారు.

వీటి సరఫరాతోపాటు విద్యుచ్ఛక్తిని ఎక్కువ మందికి ముట్టగు వీటి ఎతకాలను కూడా అమలుచేయడం అవసరమవుతున్నదని. వీటివల్ల కూడా రైతులకు అనేక కష్టాలు కలుగుతున్నవని. ఇవన్నీ సమగ్రంగా పూర్తిచేసినప్పుడు రైతుల కష్టాలు నివారించబడి స్వయంపోషణ తద్వారా దేశ పౌభాగ్యం ఏర్పడగలదని అయన అన్నారు.

రైతుల ప్రాముఖ్యాన్ని మరొక్కసారి జ్ఞప్తికి తెచ్చుకొని, లాలీబహదూర్ శాస్త్రి మనకందించిన "జై జవాన్ - జై కిసాన్" నినాదాన్ని జ్ఞానం చేసుకోవాలని అయన ఉద్బోధించారు.

దేశ సరిహద్దులకు మన జవాన్లు ఏవిధంగా అప్రమత్తులై దివారాత్రులు కాపాడుతున్నారో, అదే మాదిరి దేశ సౌభాగ్య రక్షణకు మన రైతు సోదరులు అహర్నిశలు శ్రమ కోర్చి కృషిచేస్తున్నారని. వారికి ఎదురు అవలంబనులు తెలిసి, కృతజ్ఞత చూపాలని అయన విజ్ఞప్తి చేశారు.

తక్కువ ఋణాల బకాయిల వసూలు

బలవంతంగా చేసున్నట్టుఖమ్మం కాంగ్రెసు నాయకుల ఆరోపణ

హైదరాబాద్ అక్టోబర్ 4 — పేదలను, అస్తులను జప్తుచేయడం ద్వారా తక్కువ ఋణాల బకాయిలను బలవంతంగా వసూలు చేసున్నట్టు తమకు దూరిగా తెలిసిందని ఖమ్మం జిల్లా కాంగ్రెసు పక్షం కార్యదర్శి శ్రీ కె. అనంతరెడ్డి శాసనసభ్యుడు శ్రీ కె. కొండయ్య రెవిన్యూ మంత్రికి విన్నవించారు

రెండేళ్ళ నుంచి ఎండలు బాగా వండక రైతులు బాగా ఇబ్బందులు పడుతున్న ఈ తరుణంలో ఈ బకాయిల వసూలు కార్యక్రమాన్ని అధికారులు తీవ్రంగా సాగిస్తూవుండడం విచారకరమని వారు రెవిన్యూ మంత్రికి తెలియజేశారు.

తెలంగాణా ఎయిడెడ్ స్కూల్స్ టీచర్ల ఇబ్బందులు

విద్యామంత్రి శ్రీ రాఘవులుకు వినతిపత్రం సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 4 — తెలంగాణా ఎయిడెడ్ ప్రయివేటు స్కూల్స్ టీచర్స్ గిల్డు తరపున ప్రతినిధివర్గంవారు నిన్న రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ టి. వి. రాఘవులును సందర్శించి. తమ హక్కుల సాధనకొరకు కృషిచేసే టీచర్లను కొన్ని స్కూళ్ళ యాజమాన్య వర్గాలవారు ఎలా కష్టనష్టాలకు గురిచేస్తున్నదీ వివరించి చెప్పారు.

విద్యా సంవత్సరం మొదట్లో కూడా టీచర్లను ఉద్యోగాలనుంచి తొలగిస్తున్నారని ప్రతినిధివర్గం వారు మంత్రికి విన్నవించారు.

ఇలాంటి కేసుల పూర్తి వివరాలను పొందుపర్చిన ఒక వినతి ఎత్రాన్ని మంత్రికి ప్రతినిధి వర్గంవారు సమర్పించారు.

ఈ ప్రతినిధి వర్గంలో శ్రీ కె. వి. అయ్యర్, శ్రీ కృష్ణసింగ్‌లాత్, శ్రీ కె. నారాయణమూర్తి, శ్రీ వి. వెంకటేశ్వర్లు శ్రీ ఎం. నజారేత్ వున్నారు.

"దేశాభ్యుదయానికి రైతుల అభివృద్ధి ప్రధానం"

తక్కువ ఋణాల బకాయిల వసూలు

తెలంగాణా ఎయిడెడ్ స్కూల్స్ టీచర్ల ఇబ్బందులు

పెత్తందారు

"ఎందుకో తెలియని సమ్మె"



విజయవాడ కాలేజీ విద్యార్థుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 4 — విజయవాడలో యస్. ఆర్. ఆర్. వి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు నేడు సమ్మె చేసి. మోటార్ వైహికిల్ కొప్పులను రద్దు చేయాలని నినాదాలు చేస్తూ పురవీధుల గుండా ఊరేగారు.

భావన్నారాయణ కాలేజి విద్యార్థులు గత నెల 29వ తేదీనుంచి సమ్మెను కొనసాగిస్తున్నారు. కాని కాలేజిని ఈ నెల 24వ తేదీ వరకు మూసివేశారు

డిగ్రీ క్లాసులలో మోటార్ వైహికిల్ సెస్సు ఈ సంవత్సరమే కళాశాలలో ప్రవేశపెట్టారు గత సంవత్సరం నుంచి రిజిస్ట్రేషను విధానము అమలులో వున్నది దానికి బదులుగా మోటార్ వైహికిల్ రెగ్యులేషన్ విధానం ప్రవేశపెట్టడంవల్ల విద్యార్థులను రిజిస్టరు చేసే ఎక్కువ మంది విద్యార్థులను ఉత్తీర్ణులకాకుండా వుండే ధోరణిని అమలు జరుపుటకే ఈ పద్ధతి తీసుకొనబడినదని భావిస్తూ సమ్మెను కొనసాగించడం జరుగుతుందని విద్యార్థినాయకులు అన్నారు.

సమ్మెలో మేరిసి. సెల్లా. కాలేజి విద్యార్థినులు లయోలా కాలేజి విద్యార్థులు పాల్గొనుట లేదు.

తేయాకు తోటల యజమానులకు, కార్మికులకు మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం అస్సాంలో వి దాదాపు నాలుగు లక్షల మంది తేయాకు తోటల కార్మికులు దియ్యం రేషన్ బకాయిలకు నష్టపరిహారాన్ని పొందనున్నట్టు గౌహతి వార్త.

విశాఖలో విద్యార్థులపై పోలీసు కాల్పులు

జిలా కాంగ్రెసు, యువజన కాంగ్రెసు నాయకుల నిరసన

విశాఖపట్నం అక్టోబరు 4 — విశాఖపట్నం జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అరాధ్యుల అప్పారావు, విశాఖపట్నం నగర యువజన క

"కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక విషయమై కలహాలు అనర్థదాయకం"

అందరికి ఆమోదయోగ్యుడైన వ్యక్తిని వర్కింగ్‌కమిటీ సూచించదగునని శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రకటన

మరి 25 సంవత్సరాల వరకు ఒకే తాత్వికదృష్టిగలపార్టీల మిశ్రమ ప్రభుత్వాల నిర్మాణం అభిలషణీయంకాగలదని వివరణ

బెంగుళూరు, అక్టోబర్ 4—

కాంగ్రెసు కొత్త అధ్యక్షుడుగా అందరికి ఆమోదయోగ్యుడైన వ్యక్తి పేరును, వర్కింగ్ కమిటి సూచించడం సాధ్యం కాగలదన్న ఆశాభావాన్ని చిన్న రాత్రి ఇక్కడ శ్రీ ఎస్. కె. పాటిల్ వ్యక్తపరిచారు.

శ్రీ పాటిల్ తన వ్రతికి గోష్ఠిలో అడిగిన ప్రశ్నకు సమాధానాలు చెబుతూ వర్కింగ్ కమిటి సభ్యులు సమావేశమై, అన్ని వర్గాలకు ప్రీతిపాత్రుడై కాంగ్రెసుకు సమర్థంగా పౌరధ్యం వహించగల వ్యక్తిని నిర్ణయించడం అవసరమని నిరూపించారు.

కాంగ్రెసు పార్టీ ఇప్పటికే దుర్బలమై వున్నందున ఈ సమస్యపై కలహించుకొనడం అనర్థకరమని అయన హెచ్చరించారు.

తనకు పోటీచేసే ఉద్దేశం కలదా అని ప్రశ్నించగా, తాను రంగంలో లేనని, శ్రీ కామరాజ్ తన పదవిని కొనసాగించడానికి అంతగా ఉత్సాహాన్ని ప్రదర్శించడం లేదని, శ్రీ కామరాజ్ కంటె సమర్థుడైన వ్యక్తి ఎవరైనా వున్నారేమో అన్వేషించడం తమ కర్తవ్యమని శ్రీ పాటిల్ విశదీకరించారు.

మిశ్రమ ప్రభుత్వాలు

దేశంలో అందరికి ఆమోదయోగ్యమైన కార్యక్రమాల నిర్వహణ కోసం ఒకే తాత్విక దృష్టిగల పార్టీలతో కూడిన మిశ్రమ ప్రభుత్వాలు రావొచ్చు. ఇరవై అయిదేళ్ళ వరకు అభిలషణీయమైనవన్న అభిప్రాయాన్ని మాజీ కేంద్రమంత్రి శ్రీ పాటిల్ వ్యక్తంచేశారు.

ఈ విషయంలో మనం ఎంత త్వరితంగా ప్రవేశిస్తే అంత ఉత్తమమని అయన అభిప్రాయపడ్డారు.

కేంద్రంలో కూడా మిశ్రమ ప్రభుత్వం ఏర్పడాలని మీరు సూచిస్తున్నారా? అని ప్రశ్నించగా, ఆ విషయాన్ని గురించి నలహా ఇవ్వడానికి తాను అర్హుడను కానని, తాను కనీసం పార్లమెంటులో కూడా స్థానాన్ని కలిగి వుండలేదని శ్రీ పాటిల్ బదులు చెప్పారు.

తన దృష్టిలో ఒకే తాత్విక దృక్పథంగల పార్టీలు ఏవో తెలుపాలని అడగగా అట్టి పార్టీలను ఇతమిత్థంగా పేర్కొనాలని తాను అభిలషించడం లేదని శ్రీ పాటిల్ చెప్పారు.

దేశంలో కాంగ్రెసు, స్వతంత్ర, ప్రజాసోషలిస్టు, దనసంఘం ప్రజాస్వామ్య పక్షాలు, తమకు డి. ఎం. కె. విషయం తెలియదని, కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యవాదులు కాదని, సంయుక్త సోషలిస్టు వార్తిపై తనకు సందేహాలు కలవని శ్రీ పాటిల్ అన్నారు.

జనరల్ ఎన్నికలకు రెండు, మూడు నెలలముందే మిశ్రమ ప్రభుత్వాలు అనువరణీయమైన వన్న దృఢాభిప్రాయం తనకు కలిగిందని. దేశంలో ప్రభుత్వాన్ని నిర్వహించగల రెండు పార్టీలు రూపొందడానికి కనీసం 25 యేళ్ళు పట్టగలదని శ్రీ పాటిల్ అన్నారు.

కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీల మధ్య పొత్తు అసంభవమని, అంగీకార యోగ్యమైన కార్యక్రమం ప్రాతిపదికపై నే పార్టీల మధ్య సహకారం సుసాధ్యమని అయన నిరూపించారు.

కాంగ్రెసుకు సంఖ్యాబలం అధికంగా వున్న రోజులలో కూడా సర్వసం అంగీకారయోగ్యమైన కార్యక్రమం ప్రాతిపదికపై ఒకే తాత్విక దృక్పథంగల పార్టీలు సమష్టిగా వ్యవహరించాలనడంలో అనుచితం లేదని తాను చెబుతూ వుండేవాడినని అయన తెలిపారు.

రాష్ట్రాలలోని ప్రస్తుత మిశ్రమ ప్రభుత్వాలు అసహజమైనవని, లక్ష్య శుద్ధి రహితమైనవని శ్రీ పాటిల్ విమర్శించారు.

శివసేనపై విశిత విమర్శ

బొంబాయిలో ఏర్పడిన శివసేన విషతుల్యమైనదని. నియంతృత్వ యుక్తమైనదని. ఉదరవిమానపూర్వకమైనదని శ్రీ పాటిల్ నిరసించారు. అది లక్షణరహితమైనదని కూడా అయన అన్నారు.

కాంగ్రెస్‌లో దొంగ సభ్యత్వాలు కలవన్న విషయాన్ని శ్రీ పాటిల్ అంగీకరించారు. అది దొంగ ఓయు క్తమైనదని, ఏపరిష్ఠ అటి అక్రమాలను అంగీకరించ జాలదని. వర్కింగ్ కమిటీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నదని అయన అన్నారు.

మైసూరులోని మాండ్య నియోజక వర్గం నుంచి పార్లమెంటుకు జరగనున్న ఉపఎన్నికలో పోటీచేసే విషయమై తాను ఎట్టి సూచన చేయలేదని శ్రీ పాటిల్ తెలియజేశారు.

ఆ నియోజకవర్గంనుంచి ఎవరిని నిలబెట్టవలసినదీ మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ, ముఖ్యమంత్రి సూచించవలసి వుంటుందని అయన అన్నారు.

పశ్చిమబెంగాల్ పి.సి.సి.వ్యవహారాలు

అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు ప్రతిపాదనపై రెండు రోజులలో తుది నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 3— పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటిని రద్దుచేసి అడ్‌హాక్ కమిటిని ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన పై ఒకటి రెండు రోజులలో తుది నిర్ణయం జరగగలదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో 45 నిమిషాలు చర్చించిన అనంతరం అయన విలేకరులతో మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు.

ప్రధానితో చర్చల అనంతరం శ్రీ కామరాజ్, శ్రీ అతుల్యఘోష్‌తో చర్చించారు.

ఈ విషయమై తుది నిర్ణయం గైకొనడానికిముందు శ్రీ కామరాజ్ ఇతర సీనియర్ నాయకులతో కూడా చర్చించగలరని అయన వెల్లడించారు చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షునితో శ్రీ జి.ఎల్. నందా చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3— శ్రీ జి. ఎల్. నందా నేటి రాత్రి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకొని పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు వ్యవహారాలను గురించి చర్చించారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటి స్థానంలో ఏర్పాటు చేయనున్న అడ్‌హాక్ కమిటిని గురించి విరివి చర్చించినట్లు తెలుస్తున్నది.

అడ్‌హాక్ కమిటీపక్షాన పేర్లు ఎన్నుకు ప్రతిపాదిస్తారని స్థానికులన్నారు శ్రీ నందాను ప్రశ్నించగా ఈ విషయంలో అధ్యక్షుడే తగు నిర్ణయం గైకొనగలరని సమాధానం చెప్పాడు.

నేటి పాయంత్రం శ్రీ కామరాజ్ స్థానికులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ అవసరమైనచోట్ల అడ్‌హాక్ కమిటీలను ఏర్పాటు చేయడంలో తప్పేమీ లేదని అన్నారు. కొత్త రాష్ట్రాలలో అడ్‌హాక్ కమిటీలను ఏర్పాటుచేసే సమస్యను గురించి గత కొద్ది రోజులుగా మాహాబలా ఎర్పడు జరుగుతున్న పని అయ అన్నారు.

పి. సి. సి. రద్దుకు శ్రీ అతుల్యఘోష్ వ్యతిరేకత

న్యూఢిల్లీ, అక్టోబర్ 3—పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటి స్థానంలో అడ్‌హాక్ కమిటి నియామకానికి తాను ఇప్పటికీ తీవ్రవ్యతిరేకినని అరిందియా కాంగ్రెసుకమిటి కోశాధికారి శ్రీ అతుల్యఘోష్ నేడిక్కడ ప్రకటించారు.

ఈ ప్రతిపాదనకు తన వ్యతిరేకతను తెలియజేస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు లేఖ వ్రాశానని కూడా అయన అన్నారు.

ఈ విషయంలో తన అభిప్రాయాలను మార్చుకొన వలసిన పరిస్థితులేవి ఏర్పడలేదని అయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ రాజీనామా చేయడానికి గల అవకాశాలపై వ్యాఖ్యానించ కలసిందిగా కోరగా "అయన మనస్సులో ఏమున్నదో నాకు ఎలా తెలుస్తుంది. అయన ఇప్పటివరకు రాజీనామా చేయలేదు. దానిపై వచ్చిన వదంతులలో సత్యం లేదని స్పష్టమైన"దని శ్రీ అతుల్యఘోష్ అన్నారు

"కమ్యూనిస్టులు లేని మిశ్రమ ప్రభుత్వాలను బలపరుస్తాము"

స్వతంత్ర పార్టీ ఎం. పి. శ్రీ పటోడియా వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 4—మితవాద, అతివాద కమ్యూనిస్టు పార్టీలు భాగస్వాములుగా లేని మిశ్రమ ప్రభుత్వాలను తన పార్టీ స్వతంత్రపార్టీ బలపరగలదని పార్లమెంటు సభ్యుడు శ్రీ డి.ఎన్. పటోడియా నేడిక్కడ వ్రతికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

పశ్చిమబెంగాల్ శాసన సభలో తమ పార్టీ సభ్యుడు ఒక్కరేగలరని, కమ్యూనిస్టేతర ప్రభుత్వాన్ని ఏర్పరిస్తే అజయ్‌కుమార్ ముఖర్జీని స్వతంత్రపార్టీ బలపర్చగలదని శ్రీ పటోడియా అన్నాడు.

మాస్కోలో జోర్డాన్ రాజు హుస్సేన్ సంప్రతింపులు

మాస్కో, అక్టోబర్ 4— జోర్డాన్ రాజు హుస్సేన్ మాస్కోలో సోవియెట్ నాయకులతో అర్థిక, అయుధ సహాయం గురించి చర్చలు జరిపారు. రాజు హుస్సేన్ గౌరవార్థం క్రెమ్లిన్‌లో విందు జరిగింది.

హజారిబాగ్ సమీపంలో అల్లర్లు

ఇరువురి మృతి: 12 మందికి గాయాలు

హజారిబాగ్, అక్టోబర్ 3— ఇక్కడకు 45 మైళ్ళ దూరంలో వున్న టెహమాట్‌లో గత ఆదివారంనాడు మత సంబంధమైన అల్లర్లు జరిగినవని, ఈసందర్భంలో ఇద్దరు మరణించారని, అయిదుగురు గాయపడినారని నేడిక్కడకు వార్తలు చేరాయి.

ఈ సంఘటన తర్వాత హజారీబాగ్ జిల్లాలో 144వ సెక్షన్‌క్రింద ని షేధపు ఉత్తర్వులను జారీచేశారు.

అల్లర్లు జరిగిన ప్రాంతానికి హుటాహుటిని పోలీసుబలగాన్ని పంపారు.

ఉత్తరసుమత్రాలో చైనీయుల అల్లర్లు

ఇండోనీసియన్ సైనికుల కాల్పులు : ఇద్దరి మృతి

జకర్తా, అక్టోబర్ 3— ఉత్తర సుమత్రాలోని మెడాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక కర్రోలాన్ని దేసిన చైనా జాతీయులను చెదరగొట్టడానికి ఇండోనీసియన్ సైనికులు కాల్పులు జరపగా ఇద్దరు చైనీయులు మరణించినట్లు, అనేకులు గాయపడినట్లు నేడు ఇక్కడకు చేరిన విశ్వసనీయమైన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

గత ఆదివారం చైనా జాతీయ దినోత్సవ సందర్భంలో నగరం శివార్లలోవున్న ఒక చైనీస్ కనిరంపై కొందరు ఇండోనీసియన్లు దాడి జరిపిన సందర్భం ఈ కాల్పులు జరిగినట్లు ఈ వార్తలు తెలియజేస్తున్నవి.

అగ్నేయ జావాలోని ఇమాడ్‌జంగ్‌లో చైనా వ్యతిరేకత అల్లర్లలో కొద్ది రోజుల క్రితం 160 కి పైగా దుకాణాలను, 20 కార్లను తగులబెట్టడం జరిగింది.

గత ఆదివారం సంఘటనలలో చైనా, ఇండోనీసియా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

గత ఆదివారం ఇండోనీసియన్లు చైనా సంపదలనున్న వారి కనిరంపై దాడిచేయగా జరిగిన సంఘర్షణలో పెక్కు మంది గాయపడ్డారు.

దీనిపై చైనా కాండిక్కులు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనం జరుపగా, ఆ ప్రదర్శనను బలంతో చెదరగొట్టారు.

జకర్తాలో నెలకొనగల చైనా ఆదికాలుడు వైర్యుడి మావోను స్తుతించే వినాదాలు చెబ్తూ, ధ్వంసం చేయబడిన తమ ఎంబసీ నిలువల నిరసన ప్రదర్శన జరిపారు.

చైనా ఎంబసీలో పనికి వెళ్ళడానికిగాని, సైనిక అనుమతికి వెళ్ళి చైనా దౌత్యోద్యోగులను మాడడానికి గాని పెక్కు మంది ఎంబసీలకు అనుమతి ఇవ్వడానికి ఇండోనీసియా సైనికులు నిరాకరించారు.

చోలావద్ద ఇండియా స్థావరాలు

అన్నీ మన సైనికుల అధీనంలోనే వున్నట్లు వార్త

న్యూఢిల్లీ, అక్టోబర్ 3—సిక్కిం-టిబెట్ సరిహద్దులలోని చోలా ప్రాంతంలో గత ఆదివారం చైనీయుల దాడికి ముందు భారతీయ సైనికుల అధీనంలోవున్న స్థావరాలు అన్నీ చేటికి వారి అధీనంలో నే వున్నట్లు నేడిక్కడకు చేరిన సమాచారంద్వారా తెలుస్తున్నది.

ఉభయ పక్షాలకు సంభవించిన నష్టాల వివరాలను అందవా వేస్తున్నారు. ఆ స్థలం, పంచుటన వ్యవహారం దృష్ట్యా అధికమైన అందవా తేలడానికి ఇంకా ఒకటి, రెండు రోజులు పట్టవచ్చునట

వాటులావద్ద జరిగిన వద్దతిలో నే చైనీయులు భారీ కనిష్టులతోను అన్ని రకాల ఆయుధాలతోను దాడిజరిపారు. మన దళాలు కూడా అదే మోతాదులో బుద్ధిచెప్పాయి.

ఆ నాటి పాయంత్రమే 5 గంటలకు కాల్పులు నిలిచిపోయాయి అన్నట్టి నుంచి తిరిగి ఎట్టి సంఘటన మరి జరగలేదు.

మార్కెట్‌లోకి స్వేచ్ఛగా చక్కెర విడుదల

ధరలు కల్పించే కొత్త విధానాన్ని త్వరలో అమలుచేయాలని ప్రభుత్వం యోచన

ఎగుమతులపై విధించిన నిర్బంధాలను కొనసాగించాలని నిర్ణయించినట్టు దయాస్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 4—

చక్కెర విషయంలో అనుసరించనున్న కొత్త విధానాన్ని అనుకున్న దానికంటె ముందుగానే అమలు చేయడానికిగల అవకాశాలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ డి. ఎల్. దయాస్ నే డిక్కడ వెల్లడించారు.

చక్కెర పరిశ్రమ అభివృద్ధి మండలి సమావేశంలో శ్రీ దయాస్ ప్రసంగిస్తూ, మార్కెట్‌లోకి ఎట్టి నిబంధనలు లేకుండా చక్కెరను స్వేచ్ఛగా విడుదల చేయడానికే ఈ కొత్త విధానం ఉద్దేశించ బడినదని చెప్పారు.

మార్కెట్‌లో అమ్మకానికి చక్కెరను ఎట్టి నిబంధనలు లేకుండా విడుదలచేయవలసిన ప్రాముఖ్యతను ప్రభుత్వం గుర్తించినదని, ఇట్టి చక్కెర ధర కొంచెం ఎక్కువైనప్పటికీ చక్కెర కొరతను నివారించడానికి తోడ్పడగలదని అయన పేర్కొన్నారు.

అయితే, ఈ కొత్త విధానాన్ని ముందుగా అమలు చేయడంవల్ల ఏర్పడిన స్వేచ్ఛను వినియోగించుకొని ధరలు పెంచ ప్రయత్నించకి చక్కెర పరిశ్రమ గురికారాదని అయన సూచించారు.

ఈ విషయంలో దూరదృష్టితో వ్యవహరించి పరిశ్రమ తనకుతానుగా ఒక ప్రవర్తన నియమావళిని రూపొందించుకోవాలన్నారు.

శ్రీ డి. ఎల్. దయాస్ చక్కెర పరిశ్రమ అభివృద్ధి మండలి చైర్మన్ కూడా.

చక్కెర పరిశ్రమకు ద్యాంకులు అడ్వాన్సులు ఇచ్చే విషయంగురించికూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అయన వెల్లడించారు.

చెరకు అదే సీజన్‌లో చక్కెర ఫ్యాక్టరీలకు ద్యాంకుల నుంచి అడ్వాన్సులు అవసరమవుతాయన్న అంశం ప్రభుత్వానికి తెలుసు నన్నాడు.

తమకు సమర్పించిన చెరకు ధరల చెల్లింపుల విషయంలో ఫ్యాక్టరీలు జాగు చేయరాదని అయన చెప్పారు. ఈ దాడి ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనుగోలు చేసిన మొత్తం చెరకు విలువ 95.57 కోట్ల రూపాయలు కాగా, మార్చి వరకు చెసిన చెల్లింపుల విలువ 83 63 కోట్ల రూపాయలు మాత్రమేనని. అంటే 12 కోటి రూపాయల మేరకు బకాయిలు వుండిపోయాయి. ఇవి బాలా త్వరితమైన విషయమని సమస్యా పరిష్కారానికి ఎంత త్వరగా కృషి చేస్తే అంత మంచిదని అయన పేర్కొన్నారు.

రైతులకు ఇవ్వవలసిన బకాయిల విషయంలో ప్రభుత్వం తీవ్ర వైఖరిని అవలంబించగలదని. ఇట్టి బకాయిల వసూలుకు రైతులు గైకొనే చర్యలకు ప్రభుత్వం సమర్థించి గిడదని అయన హెచ్చరించారు.

వ్యాక్టరీ ప్రాంతాలలో చెరకుసంబంధ అభివృద్ధికి ఫ్యాక్టరీ యజమానులు గైకొన్న చర్యలపట్ల అయన తమ అసంతృప్తిని ప్రకటించారు. ఈ విషయంలో ప్రభుత్వం ప్రతి సందించే విషయంలో రైతులకు ప్రోత్సాహముండదని అయన అన్నారు.

ఇరిగేషన్ సౌకర్యాలు గల ప్రాంతాలలో మొదటి పరిపాటి అయిన వెంటనే. అనగా డిసెంబరు-మే నెలల మధ్యకాలంలో ప్రతి సంవత్సరంలో ప్రతిని సందీంచవచ్చునని. దీనివల్ల అన్ని రోజులలో ఉద్యోగోపాధి కూడా లభించగలదని అయన పేర్కొన్నారు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థచే పొగాకు నిల్వల కొనుగోలు సమస్య

పొగాకు నిల్వల కొనుగోలు బాధ్యతను ప్రభుత్వ వాణిజ్య సంస్థ చేపట్టే సమస్య నుగురించి కూడా తాను కేంద్ర ప్రభుత్వంతో చర్చించినట్లు శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 25 లక్షల కిలోగ్రాములకు పైగా పొగాకు నిలువ వున్నది రాష్ట్రంలో పొగాకును కొన, మంచి ధరకు విక్రయించడానికి పెక్కు గిడ్డంగులను స్థాపించాలని అయన కేంద్రాన్ని గట్టిగా కోరారు.

తన అభ్యర్థనలపై కేంద్రం నిర్దయకి ఎదురుచూస్తున్నట్లు అయన చెప్పారు.

కేంద్రప్రభుత్వం ఆహార, వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. వి. నందే ఆలోచన మూడవ తేదీన మాట్లాడుతూ వ్యర్థాల రక్షణ కేంద్రాలను యాంత్రీకృత్తి కృషిలో భాగంగా చేయాలని సూచించినట్టు న్యూఢిల్లీ వార్త.

మా స్కోలో జోర్డాన్ రాజు హుస్సేన్ సంప్రతింపులు

మాస్కో, అక్టోబర్ 4— జోర్డాన్ రాజు హుస్సేన్ మాస్కోలో సోవియెట్ నాయకులతో అర్థిక, అయుధ సహాయం గురించి చర్చలు జరిపారు. రాజు హుస్సేన్ గౌరవార్థం క్రెమ్లిన్‌లో విందు జరిగింది.

సరిహద్దులలో కవ్వింపు చర్యలకు స్వస్తిచెప్పండి'

పీకింగ్‌కు భారత ప్రభుత్వం హెచ్చరిక

ఎటి దురాక్రమణనైనా త్రిప్పికొట్టగలమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 3—

సిక్కిం-టిబెట్ సరిహద్దులో ఉద్రిక్తతను పెంచాలని చైనా కోరుతున్నదని ఇండియా నేడు విమర్శించింది సరిహద్దులలో కవ్వింపు చర్యలకు స్వస్తిచెప్పవలసిందిగా పీకింగ్‌ను ఇండియా హెచ్చరించింది.

ఢిల్లీలోని చైనా దౌత్యోద్యోగికి నేటి సాయంత్రం అందజేసిన లేఖలో సరిహద్దులను కాపాడుకుంటు తన భూ తంలోని, సరిహద్దులపై ఎటి దురాక్రమణనైనా త్రిప్పికొట్టాలన్నదే భారత ప్రభుత్వం దృఢ సంకల్పమని స్పష్టం చేసింది.

గత ఆదివారంనాడు సిక్కిం-టిబెట్ సరిహద్దులో గస్తీ తిరుగుతున్న భారతీయ సైనికులపై చైనీయుల "అమానవీయదాడి"ని గురించి ప్రస్తావిస్తూ చైనా సేనలు సిక్కిం వైపునగల ప్రాంతం తమదని వాదించడం అర్థంలేనిదని పేర్కొన్నారు.

అదివారంనాడు సంఘర్షణ జరిగిన కొద్ది గంటలలో పీకింగ్‌లోని భారత దౌత్యోద్యోగికి పీకింగ్ నిరసన తెలియజేయడం ఈ సంఘర్షణనుగురించి పీకింగ్ ముందుగానే ఊహించినదని అనుమానించడానికి అవకాశమున్నదని ప్రభుత్వ ప్రతినిధి నేటి సాయంత్రం చెప్పారు.

ఒక నిర్దిష్ట పథకం ప్రకారం ఈ సంఘర్షణ జరిగినదని. ఈ నిరసన లేఖ వల్ల స్పష్టమైనదని కూడా అయన అన్నారు.

టిబెట్-సిక్కిం సరిహద్దు స్పష్టంగా నిర్వచించిన అంతర్జాతీయ సరిహద్దు అని. దాన్ని చైనీయులు కూడా గుర్తించారని అ లేఖలో పేర్కొన్నారు.

వాటులావద్ద జరిగిన సంఘర్షణను పురస్కరించుకొని ప్రాంతీయ సైనికాధికారుల సమావేశం జరగాలని భారత ప్రభుత్వం చేసిన సూచనకు చైనా ప్రభుత్వం నుంచి ఎటి సమాధానం రాలేదని భారత ప్రభుత్వం ఆ నోటీలో పేర్కొన్నది.

సిక్కిం-టిబెట్ సరిహద్దులో గస్తీ తిరుగుతున్న భారతీయ సైనికులపై అక్టోబర్ ఒకటవ తేదీన చైనా సేనలు అమానవీయంగా దాడి జరిపినవని ఆ లేఖలో పేర్కొన్నారు.

చైనీయులు ఆకస్మికంగా జరిపిన దాడుల వల్ల ముందు భారతీయ సైనికు నిస్సహాయులకి నష్టాలు సంభవించినవని, తత్ఫలితంగా ఆత్మరక్షణకోసం భారతీయ సైనికులు ఎదురు కాల్పులు జరపక తప్పలేదని భారత ప్రభుత్వం ఆ నోటీలో పేర్కొన్నది.

సెప్టెంబర్ 11వ తేదీన, అక్టోబర్ ఒకటవ తేదీన చైనా దాడులవల్ల సరిహద్దులలో ఉద్రిక్తతను పెంచాలని చైనా కోరుతున్నట్టు స్పష్టమౌతున్నదని ఆ నోటీలో భారత ప్రభుత్వం స్పష్టంచేసింది.

శ్రీనగర్‌లో విద్యార్థులపై కాల్పులు

ఇద్దరి మృతి, నగరంలో కర్ఫ్యూ

శ్రీనగర్, అక్టోబర్ 3 — దాల్‌సా చౌక్ ప్రాంతంలో దౌర్జన్య చర్యలకు దిగిన విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు మరణించారు. ఒకరు తీవ్రంగా గాయపడినారు.

స్థానిక కళాశాల పేట కుండీలో చించివేయబడిన ఖురాన్ ప్రతుల కారణాన్ని వార్తలపై తమ నిరసన తెలపడానికి విద్యార్థులు ఒక ఊరేగింపు జరిపారు. ఈ ఊరేగింపును చెదరగొట్టడానికి పోలీసులు యత్నించగా విద్యార్థులు వారిపై రాళ్ళు రువ్వారు. ఈ సందర్భంలో పోలీసులు లాఠీ వార్తి, బాష్పగోళాలు ప్రయోగించినా పరిస్థితి లేక పోవటంతో కాల్పులు జరిపారు.

ఏర్పాటు రాళ్ళు రువ్వడంవల్ల డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ కె. కె. కౌలితో సహా 30 మంది పోలీసులు గాయపడినారు.

విద్యార్థులు రోడ్డుపై వెడుతున్న కారులు మైన మిలిటరీ ట్రక్కులపైన కూడా రాళ్ళు విసిరారు.

కాశ్మీర్‌లో కొన్ని ప్రాంతాలలో జిల్లా మేజిస్ట్రేటు కర్ఫ్యూ విధించారు. ఈ కర్ఫ్యూ నేటి రాత్రి 8.30 గంటల నుంచి రేపు మధ్యాహ్నం ఒంటిగంట వరకు అమలులో వుంటుంది.

విద్యాసంస్థల మూసివేత

కాశ్మీరులోని సహా నగరంలోని విద్యా సంస్థలన్నింటిని రేపటి నుంచి మూడు రోజులపాటు మూసివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

సరిహద్దులలో తూర్పు పాకిస్తాన్ సేనల సమీకరణ

కృష్ణనగర్, అక్టోబర్ 3 — తూర్పు పాకిస్తాన్, పశ్చిమ బెంగాల్ సరిహద్దులో ఉన్నియావద్ద తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్‌తో సహా భారీయు దళాలను సమీకరించినట్టు నేడిక్కడ అధికార వర్గాల ద్వారా తెలియ వచ్చింది.

ఇక్కడకు 20 మైళ్ళ దూరంలోవున్న ఉదయపూర్ సరిహద్దు గస్తీ కేంద్రానికి అభిముఖంగా తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో రెండు పటాలాల పైకిమలను, పైపిల్బ్రిదళాలను పాకిస్తాన్ సమీకరించినట్టు తెలియ వచ్చింది.

పాకిస్తాన్ సరిహద్దులో ఠానా మరి, అందుపిలో కూడా తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ వున్నారని. రాత్రివేళల సరిహద్దులో గస్తీ తిరుగుతున్నారని వార్తలు చేరాయి.

రాత్రి సమయాలలో బయటకు రావలదని సరిహద్దు గ్రామాలలోని ప్రజలను తూర్పు పాకిస్తాన్ అధికారులు హెచ్చరించారు.

సరిహద్దు ప్రాంతాలలో దొంగరవాణాను అరికట్టడానికి ఈ చర్యలు గైకొన్నట్టు తెలియచేస్తున్నారు.

సికిందరాబాద్‌లో అదియ్య మెమోరియల్ స్కూల్

సిబ్బంది సమ్మె విరమణ

హైదరాబాద్, అక్టోబర్ 4 — సికిందరాబాద్‌లో అదియ్య మెమోరియల్ హైస్కూల్ ఉపాధ్యాయులు 41 రోజులుగా జరుపుతున్న సమ్మె నేడు విరమించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పాంపిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అరిగే రామస్వామి, విద్యామంత్రి శ్రీ టి. వి. రావు వుల గైకొన్న సానుభూతి వైఖరి దృష్ట్యా ఉపాధ్యాయులు సమ్మె విరమించుకొన్నారు.

తెలంగాణా ఎయిడెడ్ ప్రయివేటు స్కూల్ టీచర్స్ గిల్డు ప్రతినిధి మాట్లాడుతూ ఈ హైస్కూలులో ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులు కాని సిబ్బందికి జీతాలను పట్టా నిర్వాహకులు ఉద్యోగి అన్నంచే విధంగా ప్రభుత్వం ఆదేశించవలసిందిగా కోరారు.

ఢిల్లీ - కరాచీలమధ్య వార్తా సౌకర్యాల పునరుద్ధరణ

కరాచీలో 9, 10 తేదీలలో ఇరుదేశాల అధికారుల చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 — ఇండియా పాకిస్తాన్‌లమధ్య వార్తా సౌకర్యాల పునరుద్ధరణకు ఇరుదేశాల మధ్యకరాచీలో తొమ్మిది, పది తేదీలలో సంప్రదింపులు జరగనున్నవి.

భారత విదేశాంగ శాఖ సూచించిన తేదీలకు పాకిస్తాన్ ప్రభుత్వం అంగీకారం తెలిపింది.

భారతీయ ప్రతినిధి వర్గం దర్శనలో పాల్గొనే నిమిత్తం ఎమిదవ తేదీ ఇక్కడ నుంచి కరాచీ బయలు దేరనున్నది. భారత ప్రతినిధి వర్గంలో వంతి. విదేశాంగ శాఖ కమిషనరు అధికారి ఒకరు వుంటారు.

పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ అర్షద్ హుస్సేన్ తన ఉద్యోగాలు కార్యదర్శి శ్రీ రాజేశ్వర దయాళ్‌ను కలుసుకొన్నారు.

పాకిస్తాన్ తిరిగి ఇండియా హైకమిషనర్ శ్రీ సేన్ న్యూఢిల్లీ వచ్చారు.

ఢిల్లీలో ప్రధానితో నాగ బృందం చర్చల వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 — ప్రధాని, నాగ అల్లరి నాయకులకు మధ్య నేడు జరగవలసిన చర్చలు వాయిదా పడ్డాయి.

అల్లరి నాగ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ శె, మువాయి అస్వస్థుడైనట్లు తెలుస్తున్నది.

విద్యుచ్ఛక్తి సరఫరా బాధ్యత పంచాయతీలకు అప్పగింత

ప్రతిపాదన పరిశీలనలో వున్నట్టు రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డు చైర్మన్ వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 3—

స్వల్పంగా జరిగే దొంగతనాలను అరికట్టడానికి ప్రయోగాత్మకంగా విద్యుచ్ఛక్తి పంపిణీని పంచాయతీలకు అప్పగించాలనే ప్రతిపాదన ఒకటి ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ బోర్డు పరిశీలనలో వున్నది.

బోర్డు చైర్మన్ శ్రీ సి. నరసింహం ఈ విషయాన్ని ఇక్కడ వెల్లడించారు. ఈ ప్రతిపాదన ప్రకారం పంచాయతీలు సప్లయి దార్లనుండి అప్పగించి, విద్యుత్ దారుల నుండి సొమ్ము వసూలుచేసే బాధ్యతను కూడా వారికి అప్పగిస్తారు.

మూసివేయడంగా ఇంజన్లు వాడకం సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నరసింహం, అధికంగా అంగీకారయోగ్య విద్యుచ్ఛక్తి సరఫరా కేంద్రాలను మూసివేస్తున్నట్లు చెప్పారు.

పశువులు, పశుమాంసం, పశుమాంసం హైదరాబాద్‌లో ఎగుమతి పశువులు మూసివేయడం, ఆంధ్రలోని రాయలసీమలో కొన్ని లారీ దాడులలో దొంగలు కూడా మూసివేయడం వున్నట్లు అయన వివరించారు.

పశువులు, పశుమాంసం కొన్ని రోజులపాటు రాష్ట్రం నుండి ఎగుమతి అవుతున్నట్లు ఈ పశువుల వ్యాపారులు తెలిపారు. ఈ ఎగుమతి ఆపివేయడం వల్ల పశువుల ధరలు పడిపోయాయని వారు తెలిపారు.

ఈ పరిస్థితులు ఎలా వున్నప్పటికీ విద్యుచ్ఛక్తి సరఫరాకు కొత్తగా కనెక్షన్లు ఇవ్వడం కూడా అయన వివరించారు.

విద్యుచ్ఛక్తి సరఫరా బాధ్యత పంచాయతీలకు అప్పగింత

ప్రతిపాదన పరిశీలనలో వున్నట్టు రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డు చైర్మన్ వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 3—

స్వల్పంగా జరిగే దొంగతనాలను అరికట్టడానికి ప్రయోగాత్మకంగా విద్యుచ

జాప్యన్ ప్రతిపాదనకు హనోయ్ తిరస్కృతి

శాంతిసాధన సమస్యపై డీన్ రస్క్‌తో భారత రక్షణమంత్రి శ్రీ స్వర్ణసింగ్ చర్చలు

హాంకాంగ్, అక్టోబర్ 4—

వియత్నాంలో శాంతి స్థాపన సమస్యనుగురించి ప్రెసిడెంట్ హోచిమిన్‌తో సంప్రదింపులు జరిపిందానికి ప్రెసిడెంట్ జాన్సన్ సూచించిన ప్రతిపాదనను ఉత్తరవియత్నాం అధికారి దినపత్రిక "నాన్‌దాన్" త్రోసిపుచ్చింది.

ఉత్తర వియత్నాం అధికార దినపత్రికలో "హెచ్చరిక" పేరిట ప్రచురితమైన వ్యాసంలో ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటనను తీవ్రంగా విమర్శించడం జరిగింది. ప్రెసిడెంట్ జాన్సన్ ప్రతిపాదన విదేశాలలో దుర్భాషణ యుద్ధాన్ని సమర్థించడంగా వున్నదని బాధ అవ్యాఖ్యాత పేర్కొన్నారు.

శాంతి సాధన గురించి ప్రెసిడెంట్ జాన్సన్ వ్యక్త పరచిన అభిప్రాయాలను ఆ వ్యాఖ్యాత విమర్శిస్తూ దురాక్రమణ యుద్ధ విధానాలను సమర్థించడానికి ఇట్టి ప్రకటనలను చేస్తున్నట్లు ఆరోపించారు.

వియత్నాం సమస్యను గురించి అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్, సమితిలో అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డుబర్గ్ ఇతరులు చేసిన ప్రకటనలకూడా ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటన తోరణిలో వున్నట్లు ఆ వ్యాఖ్యాత ఆరోపించారు.

ప్రెసిడెంట్ జాన్సన్ ప్రతిపాదనలో కొత్త ఏమీ లేదని వర్తమాన దేశాల ఎత్తిలు విమర్శించడాయని అస్పష్టమైన విదేశాలంతో శాంతి స్థాపనకు అడ్డుపడిన సంప్రతింపులను గురించి పేర్కొనడం జరుగుతున్నదని ఆ వ్యాఖ్యాత అన్నారు.

ఉత్తరవియత్నాంపై విమానదాడులను విరమించడానికి ప్రెసిడెంట్ జాన్సన్ తిరస్కరించారని, విమానదాడుల విరమణకు ఉత్తరవియత్నాం కొంత మూల్యం చెల్లించవలసి వుంటుందని అమెరికా ప్రెసిడెంట్ పరభవించారని అవ్యాఖ్యాత పేర్కొంటారు.

అమెరికా దేశరక్షణలో యుద్ధవర్యలను విరమింపజేయాలని, ఇట్టి చర్యలు విధించే హక్కు అమెరికాకు లేదని కూడా ఆ వ్యాఖ్యాత పేర్కొంటారు.

శాంతి సాధనకు జపాన్ కృషి

వియత్నాంలో శాంతి సాధనకు ఉత్తర వియత్నాం, అమెరికాల రహస్య సంప్రతింపులు ఏర్పాటు చేయడానికి జపాను ప్రయత్నిస్తున్నది. ఈ విషయం "ఆషాహి షింబున్" వెల్లడించింది.

జపాన్ విదేశాంగశాఖ మంత్రి వియత్నాంలో శాంతిస్థాపనకు దోహదం చేసే చర్యలను కొనసాగిస్తున్నారని ఆ పత్రిక వెల్లడించింది. ఈ వార్తను జపాన్ విదేశాంగశాఖ ధృవపరచడానికి లేదా ఖండించడానికి నిరాకరించింది.

శాంతి సంప్రతింపులకు ఉత్తర వియత్నాం సంసిద్ధంగా వున్నదని తెలిసి తెలుసుకొనడానికి ప్రయత్నించి వలసిందిగా జపాన్ విదేశాంగ మంత్రి విదేశాలలోని జపాన్ దౌత్య ప్రతినిధులను కోరినట్లు ఆ పత్రిక పేర్కొంటోంది.

సాయ్గాన్, హోలిండ్, లావోస్‌లలో వున్న ఉత్తర వియత్నాం దౌత్య ప్రతినిధులతో జపాన్ దౌత్య ప్రతినిధి సంప్రతింపులు కొనసాగిస్తున్నారని కూడా ఆ పత్రిక పేర్కొంటోంది. ఈ సంప్రతింపులు ఆ దేశాలలోని విదేశాల ద్వారా తెలియ వచ్చినదని ప్రకటించింది.

ఉత్తర వియత్నాం అమెరికాలు రహస్యంగా సంప్రతింపులు జరిపినప్పటికీ అట్టి చర్య వియత్నాంలో శాంతిస్థాపన సమస్యపై సమీపభవిష్యత్తులో చర్చలు జరిపేందుకు దోహదం కాగలదని ఆ పత్రిక వెల్లడించింది.

సెనెటర్ మైమింగన్ సూచన

వియత్నాంలో యుద్ధ చర్యలను అమెరికా విరమించాలని సెనెటర్ స్టూవర్ట్ మైమింగన్ సూచించారు. శాంతిస్థాపనకు దోహదకరమైన సంప్రతింపులకు ఇట్టి చర్య తోడ్పడగలదని ఆశాభావంతో అమెరికా యుద్ధ చర్యలను కట్టిపుచ్చాలి అయిన కోరారు.

యుద్ధ చర్యల విరమణ అనంతరంకూడా ఉత్తర వియత్నాం లేదా వియత్నాంలో దళాలు సంప్రతణలను కొనసాగించిన పక్షంలో ఎట్టి చర్య గైకొనడానికైనా అమెరికాకు హక్కు వుండగలదని అయిన అన్నారు.

'మూఢ విశ్వాసాలను విడనాడాలి'

కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సలహా

హైదరాబాదు, అక్టోబర్ 4 — దారిద్ర్యాన్ని ఇతర కొరతను నివారించడానికి తెలివిగా ప్రజలు మూఢ విశ్వాసాలను విడనాడాలని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ మొన్న కోరారు.

వీలైనంత దీర్ఘకాలంగా ధాన్యాలను అమ్మకం విస్తున్నారని అందువల్ల ధరలు పెరుగుతున్నాయని గమనించి ఎక్కువగా పండించడం మొదలుపెట్టడానికి మానాలని తెలుపుతూ వారి శ్రమకు దేశ సౌభాగ్యానికి ప్రయోజనం వాటిల్లగలదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరించారు. వీరలు రవిశంకర్ భారాన్ని మోస్తున్నారని ఆయన అన్నారు.

మొన్న నాయంత్రం చౌపాటి మైదానంలో జరిగిన గాంధీజీ జయంతి ఉత్సవంలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రసంగించారు.

గూడూరు కౌన్సిల్

నెల్లూరు జిల్లా గూడూరు పట్టణ సమితి వారి కౌన్సిలర్ చైర్మన్ ఎన్నిక తొమ్మిదవ తేదీ పాయంత్రం నాలుగు గంటలకు గూడూరు మున్సిపాలిటీ కార్యాలయంలో జరుగుతుంది. మధ్యాహ్నం రెండు గంటలకు కౌన్సిలర్లు ఎన్నికైన కౌన్సిలర్లను ప్రమాణ స్వీకారం చేస్తారు.

చేయిరన్, వైస్ చైర్మన్ పదవులకు పోటీ వుంటుందని తెలుస్తున్నది.

విదేశీ మారక ద్రవ్యం సముపార్జనకు కృషి

ప్రతి పరిశ్రమ తమ ఉత్పత్తులలో కొంత ఎగుమతిచేయాలని దినేష్‌సింగ్ సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 4—

దిగుమతుల నిర్వహణకు అవసరమైన కనీస విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడానికైనా, పరిశ్రమలు తమ ఉత్పత్తులలో కొంత భాగాన్ని ఎగుమతి చేయాలని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ సూచించారు

ఇందుకు ప్రతి పరిశ్రమ తమ ఉత్పత్తులు ఎగుమతికి కృషిచేయడం అవసరమని ఆయన సూచించారు.

వాణిజ్య విషయాల లోక్సభ 26 వ సమావేశంలో ప్రసంగిస్తూ, అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇండియా అలవరచుకొనవలసి యున్నదని ఎగుమతుల అభివృద్ధికి తీవ్రంగా కృషిజరగాలని శ్రీ దినేష్ సింగ్ సూచించారు.

దేశంలో పరిశ్రమల నిర్వహణకు విదేశీ సహాయంపై ఎక్కువ కాలం దేశం ఆధారపడకూడదని. స్వయంసమృద్ధిని పొగించడానికి కృషి చేయాలని అన్నారు.

విదేశీ మారకద్రవ్యం సముపార్జించే బాధ్యత పరిశ్రమలదేనని. దేశ అరిక వ్యవస్థలో సమగ్రమైయున్న అన్ని వర్గాల పని అయిన అన్నారు.

ఎగుమతుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని. ఎగుమతులకు సరుకు సహాయం దూరంలో ప్రోత్సాహ మివ్వడం జరుగుతున్నదని, అయినప్పటికి ఎగుమతులు అంతగా అభివృద్ధిచెందలేదని శ్రీ దినేష్‌సింగ్ వివరించారు.

ప్రతి పరిశ్రమ తమ ఉత్పత్తులలో కొంత భాగాన్ని ఎగుమతిచేసి, విదేశీ మారకాన్ని సాధించినట్లయితే పెక్కు సమస్యలు పరిష్కారం కాగలవని ఆయన అన్నారు.

ఎగుమతుల విషయమై ప్రస్తావించి రూపాయి విలువ తగ్గింపు తరువాత 12నెలల కాలంలో ఎగుమతులు రు. 1282 కోట్ల నుంచి రు. 1140 కోట్లకు తగ్గాయని అన్నారు. ఇదే విధంగా దిగుమతులు కూడా రు. 247 కోట్ల నుంచి రు. 85.5 కోటలకు తగ్గాయని విదేశీ మారకద్రవ్యం కొరవడడమే ఇందుకు కారణమని అన్నారు.

భారతీయ వస్త్రాలకు కూడు ఐక్యదేశాల నుంచి గిరాకీ వున్నదని. 1971 నాటికి రు. 33 లక్షల విలువగల వస్త్రాలను ఎగుమతి చేయాలని కార్పొరేషన్ నిర్ణయించి నట్లు చెప్పారు.

ప్రధాని ఇందిర విదేశీ పర్యటన కార్యక్రమం

ఎనిమిదవ తేదీన వార్సాపయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 — శ్రీమతి ఇందిరా గాంధి యూరోపియన్ దేశాలలోను, అరబ్ రిపబ్లిక్‌లోను 13 రోజులపాటు పర్యటించే మిత్రం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఎనిమిదవ తేదీన ఇక్కడినుంచి బయలుదేరుతారు.

ఆమె వార్సా వెళుతూ మార్గమధ్యంలో మాస్కో విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగుతారు. అక్కడ ఆమె సోవియట్ ప్రధాని కోసిగిన్‌తో చర్చలు జరుపుతారు.

శ్రీమతి ఇందిరా గాంధి పోలెండ్‌తో పాటు యుగోస్లావియా, బల్గేరియా, రుమేనియా దేశాలు సందర్శిస్తారు.

అక్టోబర్ 21 వ తేదీన ఢిల్లీ తిరిగి రావడానికి ముందు ఆమె అరబ్ రిపబ్లిక్‌లో రెండు రోజులు వుంటారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ రాజేశ్వర్ దయాళ్. ప్రధాని కార్యదర్శి శ్రీ పి.ఎన్. హక్సర్, వాణిజ్యశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ ఎస్. రామచంద్రన్, విదేశాంగశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ జె.ఎన్. మెహతా ప్రభృతులు ఈ పర్యటనలో పాల్గొంటారు.

శ్రీమతి ఇందిరా గాంధి అక్టోబర్ 11వ తేదీన వార్సా నుంచి బెల్‌గ్రేడ్ వెళతారు. అక్కడ మూడురోజులు వుంటారు 16వ తేదీన బుఖారెస్టు వెళతారు.

19వ తేదీన కయిరో వెళ్ళి ప్రెసిడెంట్ నాసర్‌తో చర్చలు జరిపి 21వ తేదీ ఉదయం న్యూఢిల్లీ తిరిగివస్తారు.

ఇంగ్లీషు భాష కొనసాగింపు

స్వర్గీయ నెహ్రూ ఎట్టి హామీ ఇవ్వలేదని సేఠ్ గోవిందదాస్ ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 4—హిందీ యేతర రాష్ట్రాల ప్రజలు కోరినప్పటికి కూడా ఇంగ్లీషు భాషను కొనసాగించడానికి స్వర్గీయ ప్రధాని నెహ్రూ ఎన్నడూ హామీ ఇవ్వలేదని పార్లమెంటు సభ్యుడు సేఠ్‌గోవిందదాస్ నిన్న ఇక్కడ పత్రికలవారితో చెప్పారు.

రాజకీయ వేత్తగా, ప్రజాస్వామ్యవాదిగా నెహ్రూ అందమైన హామీని ఎన్నడు ఇవ్వి వుండరని కూడా శ్రీ గోవిందదాస్ అన్నారు. అయితే నెహ్రూ హామీ ఇవ్వనప్పటికీ. అందమైన హామీ ఇవ్వడానికి ప్రధానికి రాజ్యాంగరీత్యా ఎట్టి అధికారం లేదని. అహామీని పాటించకూడదని శ్రీ గోవిందదాస్ అన్నారు.

యూనివర్సిటీ స్థాయిలో బోధన భాషగా హిందీని ప్రవేశపెట్టడానికి అవసరమైన పాఠ్య గ్రంథాల విషయమై ప్రస్తావించి, పాఠ్య గ్రంథాలు అవసరం మేరకంగా తీరగలదని అయిన తెలిపారు.

మధ్యప్రదేశ్ స్థానిక స్వపరిపాలన శాఖ పరోక్ష మంత్రి శ్రీ ఎస్. పి. తివారీ అక్టోబర్ ఒకటవ తేదీన రాయపూరులో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్థానిక స్వపరిపాలనలో ప్రత్యేక విద్యాసంస్థను త్వరలో నెలకొల్పనున్నట్లు తెలియ చేశారు.

"కాంగ్రెసుకు నంబూద్రిపాద్ సవాల్ హాస్యాస్పదం"

మంత్రివర్గంపై ఫ్రంట్‌నాయకులే ఆరోపణలు చేశారని కె.పి.సి.సి. కార్యదర్శి ప్రకటన

తిరువేంద్రం, అక్టోబర్ 4—

యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గంపై, ప్రభుత్వ పక్షానికి చెందిన ఒక ప్రముఖ నాయకుడు చేసిన ఆరోపణల గురించి బుజువు చేయవలసిందిగా కాంగ్రెసు పార్టీని, తనను ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ సవాల్ చేయడం మిక్కిలి హాస్యాస్పదంగా వున్నదని కేరళ ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. విశ్వనాథన్ నిన్న ఒక ప్రకటన చేశారు.

యునైటెడ్ ఫ్రంట్‌లో భాగస్వాములైన కొన్ని పార్టీలుకూడా ఇప్పటి మంత్రివర్గంపై ఇదివరకైన ఆరోపణలను చేసిన వని శ్రీ విశ్వనాథన్ వివరించారు.

తన మంత్రివర్గంపై వచ్చిన ఆరోపణలను వ్యవస్థాపనాలను అనువుగా మార్చడానికి ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఈ విధంగా అనుచు సమస్యను మరుగుపరుస్తున్నారని శ్రీ విశ్వనాథన్ ఆరోపించారు.

మంత్రివర్గంపై వచ్చిన ఆరోపణల గురించి విచారణ జరిపించవలసిందిగా తాను కోరానని. మంత్రివర్గం రాజీనామా చేయవలసిందిగా కోరలేదని అయిన అన్నారు. కాని ముఖ్యమంత్రి తన ప్రకటనను వేరే పద్ధతిగా మార్చడానికి యత్నించారని శ్రీ విశ్వనాథన్ అన్నారు.

మంత్రివర్గంపై వచ్చిన అవినీతి ఆరోపణల గురించి విచారణ జరిపించవలసిందిగా తాను కోరలేదని. మంత్రివర్గం రాజీనామా చేయవలసిందిగా తాను కోరలేదని అయిన అన్నారు. కాని ముఖ్యమంత్రి తన ప్రకటనను వేరే పద్ధతిగా మార్చడానికి యత్నించారని శ్రీ విశ్వనాథన్ అన్నారు.

తన మంత్రివర్గంపై వచ్చిన ఆరోపణల గురించి ఏకాంత జరిపించవలసిందిగా కాంగ్రెసు పార్టీని, తనను ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ సవాల్ చేయడం మిక్కిలి హాస్యాస్పదంగా వున్నదని కేరళ ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. విశ్వనాథన్ నిన్న ఒక ప్రకటన చేశారు.

నిజాం ప్రయివేట్ ఎస్టేట్ ఉద్యోగులు

పింఛనులు చెల్లించాలని ఎనిమిదవ నిజాం ఆదేశం

("ఆంధ్రజ్యోతి" వరిపిరి)

హైదరాబాద్, అక్టోబర్ 4—నిజాం ప్రయివేటు ఎస్టేట్‌లోని వ్యక్తులైన ఉద్యోగులకు ఈ నెల మంచి పింఛనులు చెల్లించాలని నిజాం ఆదేశించారు. పింఛనులు చెల్లించే బాధ్యత తన జాగీరైన ఏడవ నిజాం 18 సంవత్సరాలు స్వీకరించారని ఇందు నిమిత్తం అయనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక మైన నిధులు లభించేవని కాని ఏడవ నిజాం మరణించిన పిదపనే ఈ నిధులు ఇవ్వ రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించినదని నిజాం వివరించారు. ఈ విషయమై కేంద్ర హోంమంత్రిత్వ శాఖలో ఉత్తర ఎత్తుత్తరాలు జరుగుతున్నాయని నిజాం ఎస్టేట్ ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను చూచి తాను ఈ సహాయక చర్యలు గైకొనడానికి నిర్ణయించుకున్నానని నిజాం ఆశించడం జరిగింది.

తన ప్రయివేట్ ఎస్టేట్ ఉద్యోగులకు పింఛనులు, జీతాలు చెల్లించే బాధ్యత తన జాగీరైన ఏడవ నిజాం 18 సంవత్సరాలు స్వీకరించారని ఇందు నిమిత్తం అయనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక మైన నిధులు లభించేవని కాని ఏడవ నిజాం మరణించిన పిదపనే ఈ నిధులు ఇవ్వ రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించినదని నిజాం వివరించారు. ఈ విషయమై కేంద్ర హోంమంత్రిత్వ శాఖలో ఉత్తర ఎత్తుత్తరాలు జరుగుతున్నాయని నిజాం ఎస్టేట్ ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను చూచి తాను ఈ సహాయక చర్యలు గైకొనడానికి నిర్ణయించుకున్నానని నిజాం ఆశించడం జరిగింది.

ప్లాటినంతో స్వామీజీ తులాభారం

అహ్మదాబాద్, అక్టోబర్ 4— ఇక్కడ స్వామి నారాయణుని దేవాలయంలో నిన్న జరిగిన ఒక ఉత్సవంలో స్వామి నారాయణ మతవర్గాధినేత శ్రీ ముక్తజీవన్ దాస్‌జీ ప్లాటినం బరువు తూచారు.

తులాభారం కార్యక్రమం ముగిసిన పిమ్మట. 157 పౌన్లు మేరకు వున్న ప్లాటినంను శ్రీ ముక్తజీవన్ దాస్‌జీ స్వర్ణోత్సవ స్మారకట్రస్టుకు బహూకరించడం జరిగింది. ఈ ట్రస్టు పెక్కు విద్యా సంస్థలను నిర్వహిస్తున్నది.

స్వామిజీ 60 వ జన్మదినోత్సవం పండుగంగా వారం రోజుల పాటు జరిగిన తత్సందర్భంగా ఈ తులాభారాన్ని నిర్వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, స్వామీజీ అనుచరులు ఈ ఉత్సవానికి అధిక సంఖ్యలో వచ్చారు.

పశ్చిమాసియా సమస్య పరిశీలనకు భద్రతా సంఘ సభ — ఏర్పాటుకు బ్రిటన్ యత్నం

న్యూయార్క్, అక్టోబర్ 4—

పశ్చిమ ఆసియా సమస్యను చర్చించడానికి త్వరలో భద్రతా సంఘం సమావేశం జరగాలని బ్రిటన్ ఇష్టాగోష్టి సంప్రతింపులలో సభ్య దేశాలకు సూచించింది.

అందరిం ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనడానికి భద్రతాసంఘం సమావేశం ప్రయత్నించాలని బ్రిటన్ సూచించింది.

మాయిజ్ కాల్వలో త్వరలో తిరిగి నౌకల రాకపోకలకు అవకాశం కల్పించడం బ్రిటన్ అభిలాషగా కన్పిస్తున్నది.

అయితే ఇజ్రాయెల్ వైఖరిలో మార్పు లేదని పరిశీలకులు భావిస్తున్నారు. మాయిజ్ కాల్వద్వారా తమ నౌకలు స్వేచ్ఛగా ప్రయాణం చేయడానికి వమ్మతించిన పక్షంలో తాము అరబ్ భూభాగం నుంచి వైదొలగాలని ఇజ్రాయెల్ పట్టుపడుతున్నది. అమెరికా ఇజ్రాయెల్ వైఖరిని సమర్థిస్తున్నది. బ్రిటిష్ ప్రతిపాదనకు అమెరికా సుముఖంగా లేదు

బ్రిటిష్ ప్రతిపాదన పట్ల అరబ్ దేశాలు కూడా అసక్తిని వ్యక్తపరచడంలేదు. అక్రమిత ప్రాంతాలనుంచి ఇజ్రాయెల్ వైదొలగాలని మాత్రం బ్రిటన్ సూచించింది అన్న నాల్గవ తేదీనాటి స్థితిగతులకు ఉపసంహరించుకొనాలని మాత్రం స్పష్టంగా పేర్కొనడం లేదని బ్రిటిష్ ప్రతిపాదనను అరబ్ దేశాల ప్రతినిధులు విమర్శించారు.

కాల్వల విరమణ ఉల్లంఘన

మాయిజ్ కాల్వ వద్ద కాల్వల విరమణ ఒప్పందాన్ని ఈజిప్ట్ ఉల్లంఘించిన పక్షంలో తిరిగి స్థానికంగా తీవ్ర రూపంలో సంఘర్షణలు చెలరేగ వచ్చునని, అయితే ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి ఇజ్రాయెల్ సిద్ధంగా వున్నదని తెలియ వచ్చింది.

మాయిజ్ కాల్వ పశ్చిమ తీరాన వున్న నగరాల నుంచి ఈజిప్టు పౌరులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నదని, తీవ్రమౌతున్న యుద్ధపరిమాణ ఒప్పందాన్ని ఉల్లంఘించేందుకు కయిరో సిద్ధపడుతున్నదని ఇజ్రాయెల్ అధికారవర్గాలవారు అంటున్నారు.

మాయిజ్ ప్రాంతంలో ఉద్రిక్తపరిస్థితి కొనసాగించడం కయిరో లక్ష్యంగా కన్పిస్తున్నదని మాయిజ్ కాల్వ మూసివేయడానికి కారణం ఇజ్రాయెల్ అని సమితి దృష్టికి తీసుకెళ్ళడం ఈజిప్ట్ ఆశయమని ఇజ్రాయెల్ అధికార ప్రతినిధి తెలిపారు.

జకర్తా విద్యార్థుల దాడికి గురి అయిన చైనీయుల నిరసన

వెంటనే చైనా వెళ్ళడానికి తమకు అనుమతి కావాలట

జకర్తా, అక్టోబర్ 4—తమ కార్యాలయంపై ఇండోనీషియా విద్యార్థులు జరిపిన దాడికి గురి అయిన చైనా దౌత్య ప్రతినిధులు చైనా అనుమతి నుంచి ఒక తీవ్ర నిరసనను విడుదల చేశారు. వెంటనే తమను చైనా పంపించవలసిందిగా వారు కోరినట్లు మొన్న ఇక్కడ విద్యార్థులు ద్వారా అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

విదేశాంగశాఖ ప్రొటోకాల్ (దౌత్య మర్యాదలు) కార్యాలయానికి పంపిన ఈ నిరసనను ఇండోనీషియా అధికారులు స్వీకరించారు.

గాయాలు తగిలిన 13 మంది చైనీయులకు చికిత్స చేయబడింది. వీరిలో ఇంకా చికిత్స జరుగుతున్నది. వీరిలో ఒకరికి పీపు మీద గండుచెట్టు తగిలినందున ప్రమాదకర పరిస్థితిలో వున్నట్లు చెప్పబడుతున్నది.

మణిపూర్‌లో మరి అయిదుగురు ప్రముఖులు కాంగ్రెసులో చేరిక

ఇంఫాల్, అక్టోబర్ 4— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ విజ్ఞప్తిని పురస్కరించుకొని నేషనల్ కాన్ఫరెన్సు డెమొక్రాటిక్ పార్టీకి చెందిన అయిదుగురు ప్రముఖులు కాంగ్రెసులో చేరారు.

వీరిలో లోకసభ మాజీ సభ్యుడు శ్రీ ఎం. కోకేశ్వర సింగ్, రాజ్యసభ మాజీ సభ్యుడు శ్రీ ఎస్. టి. సింగ్ వున్నారు.

తాము తిరిగి కాంగ్రెసు పార్టీలో చేరాలని సంకల్పించుకొన్నట్లు కాంగ్రెసు అధ్యక్షునికి ఒక టెలిగ్రాం పంపారు.

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం విస్తరణ

తూహీరామ్‌కు పార్లమెంటరీ కార్యదర్శి పదవి

దండేపూర్, అక్టోబర్ 4— హరియానా ముఖ్యమంత్రి రావ్ బీరేంద్రసింగ్ శ్రీ తూహీరామ్‌ను హోం శాఖలో పార్లమెంటరీ కార్యదర్శిగా నియమించారు.

ప్రమాణ స్వీకారం జరిగిన వెంటనే తాను కాంగ్రెసు పార్టీ నుంచి వైదొలగి నిజాం హరియానా పార్టీలో చేరినట్లు శ్రీ తూహీరామ్ ప్రకటించారు.

దీనితో మంత్రి వర్గం సభ్యుల సంఖ్య ఇద్దరు ప్రధాన పార్లమెంటు కార్యదర్శులతో కలుపుకొని 21 కి పెరిగింది.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అహ్మదాబాదులో ప్రస్తుతం ఇండియాలో నర్యటిస్తున్న సింగపూర్ కార్మిక ప్రతినిధివర్గం అక్టోబర్ మూడవ తేదీన కొచ్చిన్ నుంచి మనురై చేరుకున్నది.

"టిబెట్‌లో నేపాలు ప్రతినిధికి ఎట్టి హాని జరగలేదు"

నేపాల్ ప్రధాన మంత్రి సూర్యబహదూర్ థాపా వెల్లడి

ఖట్మండూ, అక్టోబర్ 4— టిబెట్ రాజధాని లాసాలోని నేపాల్ కాన్సులేట్ జనరల్‌కు అవమాన్యపై జరిగిన ఎట్టి సంఘటన జరగలేదని నేపాల్ జాతీయ పంచాయత్ (పార్లమెంటు) లో మాట్లాడుతూ నేపాలు ప్రధాన మంత్రి శ్రీ సూర్యబహదూర్ థాపా చెప్పారు.

పంచాయత్ కార్యకలాపాలను సంబంధించి విలువలిగిన అధికార పత్రికలో ప్రచురించిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ థాపా పై విధంగా అన్నారు. బహుశా ఈ ప్రశ్న ఒక నేపాలీ యువి అడిగినట్లు విదేశ వర్తికలలో వచ్చిన వార్తలకు సంబంధించినట్టిదని భావిస్తున్నారు. దీనిని నేపాల్ అధికారులు ఖండించారు.

జపాన్ పత్రికలు

అక్టోబర్ 5 గురువారం 4 వ పేజీ

కావలెను

ఆంధ్రప్రదేశ్‌లోని ఒక ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పారిశ్రామిక సంస్థలో లేబర్ వెల్ఫేర్ ఆఫీసరు పదోన్నతి ఉద్యోగమునకు అర్హులు అనర్హులు, వయస్సు, మరియు అంగీకరించబడే విద్యార్హతలు పేర్కొనగలరు. 25.10.1967 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆ తేదీ తరువాత చేరిన దరఖాస్తులు పరిగణింపబడవు. దయచేసి బాక్సు నెం: 1043 C/o ఆంధ్రజ్యోతి, విజయవాడ-2 కు దరఖాస్తు చేయండి.

బౌద్ధ భిక్షుకి ఆత్మాహుతి

సైగాన్, అక్టోబర్ 4— బౌద్ధుల వ్యవహారాలలో ప్రభుత్వజోక్యాన్ని చేసుకొంటున్నదని ఆరోపిస్తూ అందుకు నిరసనగా 27 సంవత్సరాల బౌద్ధ భిక్షికి నిన్న సైగాన్‌కు 80 మైళ్ళ నైఋతిదిశగా వున్న కాన్‌ధాలో ఆత్మాహుతి చేసుకొన్నది. ఈ నగరం మీకాంగ్ డెల్టాలో వున్నది.

కాన్‌ధా నగరంలోని పగోడా వెనుక తనపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆమె ఆత్మాహుతి చేసుకొన్నది.

జపాన్ లివర్‌క్యూర్
పిల్లల లివర్, ప్లీహ వ్యాధులకు
సలహాలు ఉచితము రెండవ మకాములు
ప్రధాన ఏజెంట్ & సన్సు
ఫోన్ : 31061

పాకిస్థాన్ పత్రికలు

ఇండియా ఆక్రమణ ప్రణాళిక

కరాచీ, అక్టోబర్ 4— ఇండియా ఆక్రమణ ప్రణాళిక ఒకటి తమ వద్ద వున్నదని పాకిస్థాన్ పత్రికలు పేర్కొన్నాయి. ఇండియా ఆక్రమణ ప్రణాళిక ఒకటి తమ వద్ద వున్నదని పాకిస్థాన్ పత్రికలు పేర్కొన్నాయి. ఇండియా ఆక్రమణ ప్రణాళిక ఒకటి తమ వద్ద వున్నదని పాకిస్థాన్ పత్రికలు పేర్కొన్నాయి.

చిన్న కమతాలకు భూమిశిస్తు రెమిషన్

యు. పి. ముఖ్యమంత్రి వైముఖ్యం

లక్నో, అక్టోబర్ 4—

ఆయ ఎకరాలలోపు చిన్న కమతాలకు భూమిశిస్తులో 50 శాతం రెమిషన్ ఇచ్చే విషయమై ఏ విధమైన ప్రకటన చేసే సమస్య ప్రస్తుతం ఉత్పన్నం కాలేదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ తెలియజేశారు.

సంయుక్త విధాయకపక్ష ప్రభుత్వం ఏర్పడి పైదొలగాలని పి.ఎస్.పి. మంత్రులు అడిగిన పక్షంలోనే పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డును విరోధము చేస్తూ సంయుక్త సోషలిస్టు పార్టీ శిక్షణం గైకొన వలసి వస్తుందని మేమిటని పత్రికల వార్తలు వెలువడినవి. ఈ విషయమై ప్రశ్నించగా, శ్రీ చరణ్‌సింగ్ పత్రికలకు ఇచ్చిన సమాధానమిచ్చారు.

"నేనెప్పుడు పాత చరణ్‌సింగ్‌ను కాను. అప్పటికి, ఇప్పటికి నాలో చాలా మార్పులు వచ్చాయి" అని ఆయన అన్నారు.

వరద బాధితులకు సహాయం చేయండి

"మనుపెన్నడూ ఎరుగని కరువును గత రెండేళ్ళలో అసమాన శక్తితో మనం ఎదుర్కొన్నాము. ఇప్పుడు ఉధృతమైన వరదల వలన దేశంలోని చాలా ప్రాంతాలలో సోదర ప్రజలు నిలువనీడలేకుండా వున్నారు. వారికి మన సహాయం కావాలి. ఆపదలో వున్న స్త్రీ, పురుషులకు, పిల్లలకు కావలసిన సహాయం అందజేయడానికి ప్రధానమంత్రి జాతీయ సహాయనిధికి ఉదారంగా విరాళమివ్వమని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను."

— ఇందిరాగాంధి

ప్రధానమంత్రి
జాతీయ సహాయనిధికి
ఉదారంగా విరాళమివ్వండి

విరాళాలను ఈ క్రింది అడ్రసుకు పంపండి :
సెక్రటరీ,
ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి
ప్రధానమంత్రి సచివాలయం, న్యూఢిల్లీ.

davp 67/F-4

భారత్ హెవీప్లేట్స్ కర్మాగారంలో ఉద్యోగాలు

స్థానికులను చిన్నచూపుచూస్తున్నట్టు ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం అక్టోబరు 4 — భారత్ హెవీప్లేట్స్, వెసల్స్ కర్మాగారంలో ఉద్యోగాల విషయమై విశాఖ ప్రజలను చిన్నచూపు చూస్తున్నారని. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ప్రజలు ప్రత్యక్ష చర్యకు పూనుకోవలసి వస్తుందని వివిధ స్థానిక పార్టీలకు చెందిన కార్మిక నాయకులు ఆ ఫ్యాక్టరీ మేనేజిమెంటువారిని హెచ్చరించారు

ఇటీవలే విశాఖలో ఆధునిక కర్మాగారాలు వెలసినప్పటికీ స్థానిక ప్రజలకు ఉద్యోగాలు ఇవ్వడంలేదు. కొత్తగా వెలసి సోవియట్ సహకారంతో నిర్మిస్తున్నభారత్ హెవీప్లేట్స్, వెసల్స్ కర్మాగారానికి శంకుస్థాపన జరిపిన ఆంధ్రా కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య సానిక్షులకు అత్యంగ ప్రముఖ స్థానం ఇవ్వాలని చెప్పారు. కాని నిర్మాణ కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఉద్యోగాల విషయంలో కంటాక్టుల విషయంలో స్థానికులకు తీరని అన్యాయం జరుగుతున్నదని భావిస్తున్నారు.

ఈ కర్మాగారం హెడ్డాఫీసు ఢిల్లీలో ఉన్నది. ఇందుకు సంబంధించిన ఉన్నతోద్యోగులు ఢిల్లీలోనే వుంటారు ఉద్యోగాలకు ఇంటర్వ్యూకై ఢిల్లీ రమ్మంటారు. కంట్రాక్టులు కూడ ఢిల్లీనుంచి (కొన్ని తప్పించి) పెండ్సు పడుతాయి. ఉద్యోగాలు కాంట్రాక్టులలో మొత్తం దేశం నలుమూలలనుంచి వచ్చినవారినే ఎన్నిక చేస్తున్నారు

వెసుకబడిన ప్రాంతం అనే దృష్టితో పరిశ్రమలను స్థాపిస్తూ అందులోని చిన్న చిన్న ఉద్యోగాలు చిన్న కంట్రాక్టులు సయితం అవి ఢిల్లీలోనే పెట్టాయి అభివృద్ధి చెందిన్నూ రాష్ట్రంవారికి ఉద్యోగాలు కాంట్రాక్టులు కట్టబడితే ఈ విషయం బరిసి ప్రాంతం ఎలా అభివృద్ధి అవుతుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు

స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు ఇవ్వవలసిన కంటాక్టు పనులలో కూడా స్థానికులను నామమాత్రంగా చూడవలసిన. ఈ విషయాన్ని కర్మాగార యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యక్ష అందోళనను వారు ఎదుర్కొనవలసి వుంటుందని అంటున్నారు

పెక్కుచోట్ల గాంధీజయంతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ అక్టోబరు 4 — విజయవాడలోని వివిధ ప్రాంతాలలో గాంధీ జయంతి ఉత్సవాలు అత్యంత శ్రద్ధా సక్తులతో కొనసాగింపబడ్డాయి

గాంధీ కొండపై ఉదయం అరు గంటల నుంచి తొమ్మిది గంటలవరకు సర్వోదయ కార్యకర్తలు. గాంధీ స్మారకనిధి సభ్యులు పోరుబాట ప్రభాత్ ఫేరీ (వర్తులు సహాయి జరిపారు. మధ్యాహ్నం రెండు గంటలనుంచి పాలుగు గంటలవరకు ఖాదీప్రచారం. గాంధీ సాహిత్యం ప్రచారంగాను జరిగాయి అయిదు గంటలనుంచి ఆరుగంటలవరకు స్మారక యజ్ఞం శ్రీ దాస్లి జనార్దనస్వామి అధ్వర్యాన జరిగినది

సాంస్కృతిక కార్యక్రమాలలో విజయవాడ సంగీత కళాశాల హిందూస్థానీ సంగీత అధ్యాపకులు శ్రీ కొన్నపల్లి సుబ్బారావు పాటకచేరి. సంగీత విద్వాన్ శ్రీ మరా పాహెబ్ ఫిడేలు బోలు కార్యక్రమం, శ్రీమతి జయమ్మ గాంధి జీవితం గానం చేశారు.

శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య అధ్యక్షతన జరిగిన సభ జరిగినది. సభలో శ్రీ వ్రేలకర్జీ ప్రసంగిస్తూ గాంధి బాటే పై గాంధిజీ పేరే ఏర్పాటు చేయడం ఎంతో జ్ఞప్తిమాత్రంగా వుంటుంది దేశంలో నేటి పరిస్థితిని—గురించి విరాళి ఎదినక్కరలేదు దేశంలో అనీతి ప్రబలినందుకు ప్రతిక్షణాన్ని వింధించిన ప్రజలు లేదని పరిస్థితులు చక్కబడడానికి ఎలాటికైనా గాంధిజీ నిర్మాణ కార్యక్రమం చేపట్టక తప్పదనీ అయన అన్నారు.

విరాళాలు

గాంధిస్మారక నిర్మాణానికి, గాంధి కొండ అభివృద్ధి కార్యక్రమాలు పరిహరించడానికి జాతీయోద్యమ కంపెనీవారు రు 20 వేలు శ్రీధరరావు 25 వేలు, శాసన పట్టాలు శ్రీ దమ్మాపాటి వెంకట్రావు, శ్రీ ఎస్ ఎం.ఎ ఖుద్దూస్ ఎత్తివేతలు కలసి 50 వేలు విరాళాలు ఇచ్చారు. శ్రీ కొడాల నారాయణరావు వందన సమర్పణ చేశారు

గుడివాడలో శ్రీకాశీనాథుని నాగేశ్వరరావు టాకీస్వద్ద ఖాదీ కమిషనరోడ్డు అధ్యక్షులు శ్రీ భాటం శ్రీరామమూర్తి దాసాంజనేయుపాకీ వద్ద శ్రీనివాసరావు కొటేశ్వరరావు, నాగేశ్వరరావు రోడ్ మీద యంగ్ అర్జున కార్యాలయం వద్ద శ్రీ సుందర కనకారావు జాతీయ జండాలను ఆవిష్కరించారు

గాంధి లాన్లో అలంకరించి సూత్రయజ్ఞ కార్యక్రమం జరిపారు

కొత్తపేట

కొత్తపేట కాంగ్రెసు కార్యాలయం వద్ద సర్దార్ వల్లభ్ భాయి పటేల్ అధ్యర్యాన గాంధీజీ జయంతి ప్రారంభమైనది

ఉదయం ప్రభాత్ ఫేరీ జరిపారు. గాంధీజీ చిత్రపటానికి పూలతో కార్యక్రమం కొనసాగింపబడ్డారు పటేల్ చిత్రపటావిష్కరణ చేశారు.

కాంగ్రెస్ కార్యకర్తల సూత్రయజ్ఞములో పాల్గొన్నారు మధ్యాహ్నం కార్యకర్తల సమావేశం జరిగింది రాత్రి పాండవోద్యోగ విజయాలు నాటకం ప్రదర్శించారు అమ్మలో కార్యదర్శి శ్రీ మువ్వనేని వెంకట్రావయ్య వందనసమర్పణ చేశారు.

ఎల్ ఎల్.ఎ. అధ్యక్షునిగా రాజవరం సర్పంచ్ ఎన్నిక

అంబాజీపేట కోరు — కొత్తపేట తాలూకా తనిఖీ బ్యాంకు అధ్యక్షులు రాజవరం సర్పంచ్ శ్రీ అయ్యగారి సుబ్బారావు తూర్పు గోదావరిజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ సభ్యులుగా కొత్తపేట తాలూకా నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

తాలూకాలోని ఎంపాయితీ అధ్యక్షులందరు ఎన్నికలలో పాల్గొన్నారు అమలాపురం డివిజనల్ ఎంపాయితీ అసోసియేషన్ ఎన్నికను నిర్వహించారు

శ్రీ బుచ్చిబాబు మృతికి తెనాలిలో సంతాపం

తెనాలి అక్టోబరు 4 — ప్రఖ్యాత రచయిత శ్రీ బుచ్చిబాబు మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులు పౌరుల ఆధ్వర్యాన జరిగిన సభలో తీర్మానించారు.

శ్రీ సంజీవదేవ్ సభకు అధ్యక్షత వహించారు. హితశ్రీ శ్రీ దోనెవూడి రాజారావు కీర్తిశేషులు వ్యక్తిగత రచనా విశేషాలను వివరించారు. ఉద్దండ ప్రసాదరావు సంతాప తీర్మానం ఎతివాదించారు. శ్రీ టి. ఎస్ కొండాలరావు అభినందనలు తెలిపారు.



తూర్పుగోదావరిజిల్లా ఎలిఎల రెడ్ క్రాస్ సర్టిఫికేట్ జూనియర్ రెడ్ క్రాస్ గ్రూప్స్ రిజిస్ట్రేషన్‌లో రాష్ట్రం మొత్తంమీద ప్రథమ బహుమతిని పొందింది హైదరాబాద్‌లో గవర్నర్ శ్రీ భానుప్రకాశ్ ఆ సంస్థ గౌరవ కార్యదర్శి శ్రీ బి వెంకట్రామయ్యకు బహుమతి ప్రదానం చేసున్నారు

పల్లెలు:పట్టణాలు

చీరాలరూరిపేట : గుంటూరు జిల్లా చీరాలరూరిపేట వియోజకవర్గం స్వతంత్ర పార్టీ కార్యకర్తలు ఇటీవల శ్రీ ఎలూరి హరినారాయణ అధ్యక్షతన సమావేశమై ఉపకేంద్ర వియోజకవర్గం కమిటీని ఏర్పాటుచేశారు. సమావేశానికి కొన్ని సభ్యులు కడియమళ్ళ బువ్వయ్య హాజరయారు. అధ్యక్షులు శ్రీ బాల నేని లక్ష్మీకాంతయ్య. ఉపాధ్యక్షులు శ్రీ మలా మౌలానాహెబ్ కార్యదర్శి శ్రీ కళ్కూరి సుబ్బారావు సహాయకార్యదర్శి శ్రీ కొమిశెట్టి శివయ్య కోశాధికారి శ్రీ బొలినేని రాములు సభ్యులు శ్రీయుతులు చిటిబోతు విరయ్య, చిటిబోయిన వస్తానయ్య. కిలారి శేషయ్య, గుజా సీతకపేశ్వర్లు, షేక్ మౌలాలి కిలూరి వాగేశ్వరరావు

భీమవరం : సత్య కార్యావరణ సమితి అదేశానుసారం ఇటీవల తాలూకా ఎన్ జి. వోలు. నాలుగవ తరగతి ఉద్యోగులు. ఉపాధ్యాయులు కరసన ప్రదర్శనలు జరిపారు శ్రీ చక్కని గంగిరాజు అధ్యక్షతన కరణాల సత్యనందం జరిగింగంగ జరిపారు. ప్రముఖులు మొహిద్దీన్ సుబ్బారావు గంగిరాజు మోసెస్సు రామమూర్తి ఉపన్యసించారు.

సంధ్యాల : ఎంపాయితీ సమితిలో బి కొనాల, తిమ్మాపురం పాణ్యం. గోపవరం గజులపల్లి గ్రామాలలో ఉపాధ్యాయులకు నాటక గ్రామసేవ శిక్షణ కేంద్రమును ప్రసిద్ధ వాల్ శ్రీ బి. ఎల్ నరసింహారావు అధ్యక్షతన వారంరోజులపాటు పొట్టిశ్రీరాములు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను ఏడిటర్ శ్రీ ఎస్ పటేల్ ప్రారంభించారు శిక్షణ వారం రోజులు జరుగుతుంది

వేటపాలెం: ఎంపాయితీ సమితి అధ్యక్షతన బాల వర్గపు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను సమితి ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను ఏడిటర్ శ్రీ ఎస్ పటేల్ ప్రారంభించారు శిక్షణ వారం రోజులు జరుగుతుంది

కొన్ని సహకార సంస్థలకు కొత్తగా పాలక వర్గాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు అక్టోబరు 4 — ఎడ్లబండ్ల సేవా సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గం సభ్యుల ఎన్నికలు కాకాని ప్రెసిడెంటు శ్రీ బళ్ళ వెంకట్రామయ్య అధ్యక్షతన మొన్న జరిగాయి. ఈ కింద వారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులు శ్రీ కలగర అంజనేయులు ఉపాధ్యక్షులు శ్రీమతి వెంకటేశ్వరరావు కార్యదర్శి శ్రీ కీతంరాజు రామ నారాయణరావు. డైరెక్టర్లు శ్రీయుతులు కలగర వెంకటరత్నం. గుత్తా కోటిశాస్త్రి వన్నెరెడ్డి సుబ్బారావు సుంకర భద్రాచలం.

ఎలూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, జిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్ తరఫున బ్యాంకు ప్రతినిధిగా శ్రీ కలగర అంజనేయులు. ఏలూరు కోఆపరేటివ్ యూనియన్ ప్రతినిధిగా శ్రీ కీతంరాజు రామనారాయణరావు ఎన్నికయ్యారు

శ్రీరంగపట్నం

కొడుకొండ అక్టోబరు 4 — ఎందాయితీ సమితి పరిధిలో శ్రీరంగపట్నం సేవాసహకార పరపతిసంఘం ఎన్నికలు ఇటీవల ఎన్నికల అధికారి శ్రీ చక్కపూరి రామయ్య ఆధ్వర్యంలో జరిగాయి శ్రీ అత్తిలి రామారావు ప్రెసిడెంటు శ్రీ తనకాల సూర్యనారాయణమూర్తి వైస్ ప్రెసిడెంటు. శ్రీ బుద్ధ వి రాజు సెక్రటరీ, శ్రీయుతులు కొడకణం నాగరాజు సెక్రటరీ సత్యనారాయణరావు ఎల్లపు వీరరాజు, కొయిదాల వెంకట్రాజు డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు గత సంవత్సరంకూడా వీరేశయే అధ్యక్షులుగా వున్నారు

గణపవరం

సత్తెనపల్లి, అక్టోబరు 4 — గణపవరం శ్రీ ఆంజనేయ సేవా సహకార పరపతి సంఘం మహాజన సభ శ్రీ కానూరి సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగినది లాభాలకు ప్రెసిడెంటు శ్రీ నరిగెటి మూర్తి అధ్యర్యాన నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు ప్రెసిడెంటు శ్రీ ముండవ వెంకటయ్య. సెక్రటరీ: శ్రీ ముసా వెంకటరెడ్డి, డైరక్టర్లు: శ్రీయుతులు పులిరెడ్డి పాపిరెడ్డి ముప్పా కచ్చిరెడ్డి నర్రా లక్ష్మీనరసయ్య

మోదుమూడి

మోదుమూడి అక్టోబరు 4 — దివి తాలూకా మోదుమూడి సేవాసహకార పరపతి సంఘం ఎన్నికలు ఇటీవల అధికారి ఇనిచార్జి శ్రీ బండ్రపల్లి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగాయి నూతనంగా ఈ కింది వారు ఎన్నికయ్యారు శ్రీ ఎద్దాల కుటుంబయ్య ప్రెసిడెంటు. శ్రీ తోట వెంకటేశ్వరరావు కార్యదర్శి. శ్రీ బచ్చు కమలాకుమారి ఉపాధ్యాయులు డైరెక్టర్లు శ్రీయుతులు బచ్చు దేవరావు రామయ్య. బచ్చు కృష్ణమూర్తి బచ్చు నరసింహం గాజుల రేణుకయ్య

పెద్దముద్దాలి

పామర్రు, అక్టోబర్ 4 — కృష్ణాజిల్లా పెదముద్దాలి సహకార పరపతి సంఘంవారు శ్రీ మిక్కిలినేని పాండురంగవిఠల్‌రావు అధ్యక్షతన సమావేశమై శ్రీ కంచర్ల వీరభద్రయ్యను ప్రెసిడెంటుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. శ్రీ కంచర్ల వీరభద్రుడు గత 12 సంవత్సరాల నుంచి బ్యాంకు ప్రెసిడెంటుగా ఏకగ్రీవంగా ఎన్నికవుతూ బ్యాంకు అభివృద్ధికి కృషి చేశారు. వైస్ ప్రెసిడెంటు శ్రీ నూతక్కి భాస్కరరావు సెక్రటరీ శ్రీ మిక్కిలినేని భాస్కరరావు డైరక్టర్లు: శ్రీయుతులు యలమంచిలి వెంకటాద్రి, ఈడ్పు గంటి బాబూ రాజేంద్రప్రసాదు పోట్లూరి వెంకట కృష్ణారావు, తిమ్మారెడ్డి వెంకట నారాయణ.

పెద్దాడ

పెద్దాడ అక్టోబరు 4 — కాకినాడ తాలూకా పెద్దాడ సహకార పరపతి సంఘానికి శ్రీ ముక్కామల రాజారావు అధ్యక్షతన ఇటీవల శ్రీ కొండేటి రామకృష్ణను అధ్యక్షులుగాను, ఈ కింది వారిని డైరెక్టర్లుగాను ఎన్నుకొన్నారు. శ్రీయుతులు ఉప్పలపాటి భజే నారాయణ చిట్టా నారయ్య బొడ్డు తాతమ్మ అనే తొమ్మిదుగురు. మద్దుకూరి వీరరాఘవులు. కోరా విరాజు, యార్లగడ్డి సోమరాజు

రేపల్లె

రేపల్లె, అక్టోబరు 4 — స్థానిక కొత్త పెట్టి పేట్స్ సొసైటికి ఎలక్షన్ అధికారి శ్రీ అర్ వి అయ్యరామనింగి అధ్యర్యాన ఇటీవల జరిగిన ఎన్నికలలో ఈ కింది వారు పాలకవర్గం సభ్యులుగా ఎన్నికయారు: శ్రీ కుంచపూడి గోపాలరావు ప్రెసిడెంటు, శ్రీ అలూరి వెంకటరాజువైస్ ప్రెసిడెంటు, డైరెక్టరు శ్రీయుతులు గోవర్ధనగిరి పళ్ళి శ్వరరావు, అబ్దుల్ రెహమాన్, రావు రామ మోహనరావు, పరుచూరి కుమారరాజారావు, వేసంగి బసవయ్య, పుయ్యూరు అదెయ్య, కర్రె వెంకటరెడ్డి

సభలు - సమావేశాలు

గ్రంథాలయ సంఘం

గుంటూరు, అక్టోబరు 4 — గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘం సమావేశం శ్రీ బుద్ధిరాజు రామకృష్ణరావు అధ్యక్షతన అయిదవ తేదీ సాయంత్రం అయిదు గంటలకు స్థానిక గాంధిపార్కు మునిసిపల్ రీడింగ్ రూమ్ ఆవరణంలో జరుగుతుంది. చెయిర్మన్ శ్రీ చెట్లోలు హనుమయ్య ఉచిత గ్రంథాలను స్వీకరిస్తారు

హైదరాబాద్‌లో గ్రంథాపస్కరణ

హైదరాబాద్, అక్టోబరు 4 — ఇక్కడి సరోజినీదేవి భారతి మిని థియేటరులో ఎనిమిదవ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు డాంబాగ్ బాలానందం ప్రచారణ పల్లినాటకలను శ్రీ మునిమాణిక్యం నరసింహారావు అధ్యక్షతన శ్రీ న్యాయపతి రాఘవరావు ఆవిష్కరిస్తారు.

కృష్ణాజిలా ఎస్. ఎస్. పి.

విజయవాడ అక్టోబరు 4 — కృష్ణాజిల్లా సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యకర్తలు, సాసుభూతిపరుల సమావేశం ఎల్లి మిదవ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు ఉయ్యూరులో శ్రీ శివరావు మన్న కార్యాయం వద్ద జరుగుతుందని ప్రధాన కార్యదర్శి డాక్టరు ఎం నారాయణ తెలియచేశారు. కాసాన సభ్యులు శ్రీ కె. బుచ్చిరాయుడు పాల్గొంటారు.

పెక్కు పట్టణాలలో వర్తకుల హర్తాళ్

ఆదాయపు పన్ను చట్టం సవరణకు నిరసనగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, అక్టోబరు 4 — నాలుగువందల మంది వ్యాపారులను మించి వర్తకులను చెల్లించే వారు ఆదాయం పన్నుకింద దానిలో కొంత భాగాన్ని మినహాయించి ప్రభుత్వానికి ఎప్పటికప్పుడే కట్టవలసిన విధంగా చట్టం ఆదాయం పన్ను చట్టంలో కొత్తగా చేర్చినందున పట్టణంలో వర్తకులందరు అర్థమతి తెలుపుతూ గత నెల 29 వ తేదీన పూర్తిగా హర్తాళ్ జరిపి కొట్లన్నిటిని కట్టివేశారు.

ఆ సాయంత్రం ఎత్తిన గోదావరిజిల్లా అఖిలభారత మర్చంట్స్ ఛాంబరు అధ్యర్యాన ప్రదర్శన కన్యకాపరమేశ్వరి వీధులలో బహిరంగ సభ జరిపి ఈ చట్టంవలన ఎదురగు బాధలనుపేర్కొంచి తక్షణమే దీనిని ఉపసంహరించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. మహాసభకు పట్టణంలోని అన్ని వర్తక సంఘాలు హాజరయ్యాయి. సభకు శ్రీ వెలిశెట్టి రాజా అధ్యక్షత వహించారు.

పాలకొల్లు

పాలకొల్లు అక్టోబరు 4 — హోటల్స్ మినహా పూర్తిగా హర్తాళ్ జరిగినది. పన్నును వసూలుచేసే నిబంధనలలో మార్పులకు నిరసనగా వర్తకులు ఈ హర్తాళ్ జరిపారు.

తుని

తుని, అక్టోబరు 4 — ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌పైర్డ్ ఫెడరేషన్ ఆదేశానుసారం ఆదాయం పన్ను చట్టంలో కొత్తగా బందరు నకు నిరసనగా వర్తకులు మొన్న పట్టణంలోని దుకాణాలన్నీ మూసివేశారు ఆ రోజు ధనను పట్టణంలో నుంచి తొలగించాలని కేంద్ర ఆర్థిక మంత్రికి తంతి ద్వారా విజ్ఞప్తి పంపారు.

రామచంద్రపురం

రామచంద్రపురం అక్టోబరు 4 — తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం పట్టణంలో వస్త్ర వ్యాపారస్తులు నిరసనార్థం సమ్మెకు దిగారు. ఈ విషయమై పట్టణంలోని వర్తకులందరు ఆదివారం తెలుపుతూ గత నెల 29 వ తేదీన పూర్తిగా హర్తాళ్ జరిపి కొట్లన్నిటిని కట్టివేశారు.

ఆదాయపు పన్ను చట్టం సవరణకు నిరసనగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, అక్టోబరు 4 — 13వ తేదీన జరిగే సమావేశంలో పదవీప్రమాణస్వీకారం చేయవలసి వుంటుందని తెలియచేస్తూ నోటీసులను కొత్తగా ఎన్నికైన సభ్యులు 35 మందికి బందరు మునిసిపాలిటీ కార్యదర్శి వెంకటేశ్ ఆదివారం శ్రీ సుబ్బారావు జారీ చేశారు.

మాజీ చైర్మన్ శ్రీ ఎస్ వి. గోపాలరావు వరం వారు తమకు మెజారిటీ వుందని (24 మంది సభ్యులు) చెబుతున్నారు మరొక వర్గం వారు కూడా మెజారిటీని సంపాదించడానికి కృషి చేస్తున్నారు.

మాజీ చైర్మన్ వర్గానికి బలాబలాలను సంపాదించి పెట్టే ఓటు తం శ్రీ గొరుపల్లపల్లి గత వారంలో ఇక్కడకు వచ్చి కృషి చేశారు.

తొమ్మిదవ వార్డు జనరల్ స్థానానికి ఎన్నిక లంతా తప్పనిసరి అనుగుణ్యం. ఈ వార్డు నీటుకు నామినేషన్ దాఖలు చేసిన తర్వాత అభ్యర్థి శ్రీ గొల్ల అదినారాయణ మరణించారు. ఈ కారణం చేత ఎన్నిక జరగవలసి వచ్చింది.

పట్టణంలోని మొత్తం ఓటర్లు 50 395 మంది కాగా 39 392 మంది ఓట్లు వేశారు. అధికశాతంలో స్త్రీలు (20 443 మంది) ఓట్లు వేశారు. 19 149 మంది పురుషులు ఓట్లు వేశారు. మొత్తం చెల్లని ఓట్లు 766 మాత్రమే.

31 మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు.

బందరులో నేరస్తులకు జైలు, జరిమానాలు

బందరు, అక్టోబరు 4 — చలపతికి చెందిన ఎహెచ్. నాగయ్య అనే దొంగ చిలకలపూడిలోని శ్రీ నిమగడ్డి శ్రీనివాసరావు ఇంట్లో దొంగతనం చేసిన నేరానికి చిలకలపూడి పోలీసు సబ్-ఇన్స్పెక్టరు శ్రీ బి హెచ్. ఓడుపతిరావు కేసు పెట్టగా అదనపు జుడిషియల్ ఫస్టుక్లాసు మెజిస్ట్రేట్ శ్రీ సి. రామకృష్ణారెడ్డి కేసు విచారించి ఖందితునకు ఏడు నెలలు తీవ్రశిక్ష విధించారు.

నామాని వెంకటేశ్వరరావు తప్పతాగి పోలీసు స్టేషన్‌లో అసభ్యంగా ప్రవర్తించినందుకు 20 రూపాయలు జరిమానా విధించారు.

బందరు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. అప్పలకొండ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. ఎస్. తిడ్డి సహాయంతో వ్యభిచార గృహాలపై దాడులు జరిపి ఏడుగురు వ్యభిచారులను అరెస్టుచేసి శిక్షలు పెట్టారు

తాడికొండలో మశూచి వ్యాప్తి

తాడికొండ అక్టోబరు 4 — గుంటూరు జిల్లా తాడికొండలో మశూచి వ్యాధి వ్యాప్తి గత వారం రోజుల నుంచి రూరల్ హెల్త్ సెంటరు వారు ఇంటింటికివెళ్ళి మశూచి టీకాలను వేస్తున్నారు. ప్రజలకు ఆరోగ్య సూత్రాలను తెలియజేస్తున్నట్లు మెడికల్ ఆఫీసరు శ్రీ శ్రీ ఎం రమణ రాజ్యాధ్యక్షమూర్తి వెల్లడించారు.

"అస్పృశ్యతానివారణకు తీవ్రకృషి చేయాలి"

అమలాపురం సభలో శ్రీ బి. ఎస్. మూర్తి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, అక్టోబరు 4 — గాంధి జయంతి సందర్భంగా అంతర్వేదిపాలెం నుంచి పోలవరం వరకు వారంరోజులపాటు చేస్తున్న పాదయాత్ర సందర్భంగా పేరూరు నుంచి అమలాపురానికి కేంద్ర మంత్రి శ్రీ బి ఎస్. మూర్తి సెప్టెంబరు 30 వతేదీన ఇక్కడికి వచ్చారు.

ఈ యాత్రను జిల్లా హరిజన సేవక సంఘం నిర్వహిస్తున్నది.

కేంద్ర మంత్రి రాక సందర్భంగా ఇక్కడి సుబ్బరాజు భవనంలో అమలాపురం పంచాయితీ సమితి అధ్యర్యంలో ఒక బహిరంగ సభ జరిగింది ఈ సభలో శ్రీ బి. ఎస్. మూర్తి ప్రసంగిస్తూ హిందూ సమాజంలో అస్పృశ్యతా నివారణకు తీవ్ర కృషిచయాలన్నారు

తమ ఎరిస్థితులు దుర్భరంగా వున్నందు వలన హరిజనులు ఇనాం, క్రిస్టియన్ మతాలు స్వీకరించడం జరిగినదని ఇలా జరగకుండా హిందూ సమాజం నాయకులు శ్రద్ధవహించి హరిజనుల స్థితిగతులను మెరుగుపర్చడానికి కృషి చేయాలని అయిన సూచించారు.

సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. నాయుడు స్వాగత వచనాలు పలికారు.

శ్రీ సి. సత్యనారాయణరాజు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎమ్. ఎడిశ్వర్, శ్రీ ఉటుకూరి నరసింహారావు, శ్రీ కె. ప్రభాకరరావు. శ్రీ నడింపల్లి రామభద్రరాజు, శ్రీ సుబ్బారావు శ్రీ ఎస్. వెంకటరత్నం ప్రసంగాలు చేశారు. శ్రీ డి ఎస్ నాయుడు వందన సమర్పణ చేశారు

అత్యవసరమైన ఎనిమిది శ్రీ బి. ఎస్ మూర్తి ఢిల్లీ వెళ్ళిపోయారు మిగతావారు పాదయాత్ర కొనసాగిస్తున్నారు.

బందరు పరపాలక సంఘం

కొత్తగా ఎన్నికైన సభ్యులచే 13వ తేదీన ప్రమాణ స్వీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, అక్టోబరు 4 — 13వ తేదీన జరిగే సమావేశంలో పదవీప్రమాణస్వీకారం చేయవలసి వుంటుందని తెలియచేస్తూ నోటీసులను కొత్తగా ఎన్నికైన సభ్యులు 35 మందికి బందరు మునిసిపాలిటీ కార్యదర్శి వెంకటేశ్ ఆదివారం శ్రీ సుబ్బారావు జారీ చేశారు.

మాజీ చైర్మన్ శ్రీ ఎస్ వి. గోపాలరావు వరం వారు తమకు మెజారిటీ వుందని (24 మంది సభ్యులు) చెబుతున్నారు మరొక వర్గం వారు కూడా మెజారిటీని సంపాదించడానికి కృషి చేస్తున్నారు.

మాజీ చైర్మన్ వర్గానికి బలాబలాలను సంపాదించి పెట్టే ఓటు తం శ్రీ గొరుపల్లపల్లి గత వారంలో ఇక్కడకు వచ్చి కృషి చేశారు.

తొమ్మిదవ వార్డు జనరల్ స్థానానికి ఎన్నిక లంతా తప్పనిసరి అనుగుణ్యం. ఈ వార్డు నీటుకు నామినేషన్ దాఖలు చేసిన తర్వాత అభ్యర్థి శ్రీ గొల్ల అదినారాయణ మరణించారు. ఈ కారణం చేత ఎన్నిక జరగవలసి వచ్చింది.

పట్టణంలోని మొత్తం ఓటర్లు 50 395 మంది కాగా 39 392 మంది ఓట్లు వేశారు. అధికశాతంలో స్త్రీలు (20 443 మంది) ఓట్లు వేశారు. 19 149 మంది పురుషులు ఓట్లు వేశారు. మొత్తం చెల్లని ఓట్లు 766 మాత్రమే.

31 మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు.

తుని

తుని, అక్టోబరు 4 — ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌పైర్డ్ ఫెడరేషన్ ఆదేశానుసారం ఆదాయం పన్ను చట్టంలో కొత్తగా బందరునకు నిరసనగా వస్త్రవ్యాపారులు మొన్న పట్టణంలోని దుకాణాలన్నీ మూసివేశారు ఆ రోజు ధనను పట్టణంలో నుంచి తొలగించాలని కేంద్ర ఆర్థిక మంత్రికి తంతి ద్వారా విజ్ఞప్తి పంపారు.

రామచంద్రపురం

రామచంద్రపురం అక్టోబరు 4 — తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం పట్టణంలో వస్త్ర వ్యాపారస్తులు నిరసనార్థం సమ్మెకు దిగారు. ఈ విషయమై పట్టణంలోని వర్తకులందరు ఆదివారం తెలుపుతూ గత నెల 29 వతేదీన పూర్తిగా హర్తాళ్ జరిపి కొట్లన్నిటిని కట్టివేశారు.

ఆదాయపు పన్ను చట్టం సవరణకు నిరసనగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, అక్టోబరు 4 — నాలుగువందల మంది వ్యాపారులను మించి వర్తకులను చెల్లించే వారు ఆదాయం పన్నుకింద దానిలో కొంత భాగాన్ని మినహాయించి ప్రభుత్వానికి ఎప్పటికప్పుడే కట్టవలసిన నిబంధనలను ఆదాయం పన్ను చట్టంలో కొత్తగా చేర్చినందున పట్టణంలో వర్తకులందరు అర్థమతి తెలుపుతూ గత నెల 29 వతేదీన పూర్తిగా హర్తాళ్ జరిపి కొట్లన్నిటిని కట్టివేశారు.

ఆ సాయంత్రం ఎత్తిన గోదావరిజిల్లా అఖిలభారత మర్చంట్స్ ఛాంబరు అధ్యర్యాన ప్రదర్శన కన్యకాపరమేశ్వరి వీధులలో బహిరంగ సభ జరిపి ఈ నిబంధనల వలన కలుగు బాధలనుపేర్కొంచి తక్షణమే దీనిని ఉపసంహరించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. మహాసభకు పట్టణంలోని అన్ని వర్తక సంఘాలు హాజరయ్యాయి. సభకు శ్రీ వెలిశెట్టి రాజా అధ్యక్షత వహించారు.

పాలకొల్లు

పాలకొల్లు అక్టోబరు 4 — హోటల్స్ మినహా పూర్తిగా హర్తాళ్ జరిగినది. పన్నును వసూలుచేసే నిబంధనలలో మార్పులకు నిరసనగా వర్తకులు ఈ హర్తాళ్ జరిపారు.

తుని

తుని, అక్టోబరు 4 — ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌పైర్డ్ ఫెడరేషన్ ఆదేశానుసారం ఆదాయం పన్ను చట్టంలో కొత్తగా బందరునకు నిరసనగా వస్త్రవ్యాపారులు మొన్న పట్టణంలోని దుకాణాలన్నీ మూసివేశారు ఆ రోజు ధనను పట్టణంలో నుంచి తొలగించాలని కేంద్ర ఆర్థిక మంత్రికి తంతి ద్వారా విజ్ఞప్తి పంపారు.

రామచంద్రపురం

రామచంద్రపురం అక్టోబరు 4 — తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం పట్టణంలో వస్త్ర వ్యాపారస్తులు నిరసనార్థం సమ్మెకు దిగారు. ఈ విషయమై పట్టణంలోని వర్తకులందరు ఆదివారం తెలుపుతూ గత నెల 29 వతేదీన పూర్తిగా హర్తాళ్ జరిపి కొట్లన్నిటిని కట్టివేశారు.

ఆకాశవాణి

శుక్రవారం, అక్టోబరు 6

విజయవాడ

357.1 మీ

ఆహారాలలో కల్తీ నిరోధక చట్టానికి తగు సవరణలు

అవశ్యకమని గుంటూరు వర్తక సభలో శ్రీ మద్ది సుదర్శనం, శ్రీ పటాడియా ప్రభృతుల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు అక్టోబరు 4—

ఆహారంలో కల్తీ నిరోధక చట్టానికి తగు సవరణలు అవశ్యకమని మొన్న ఇక్కడి పార్లమెంటు సభ్యులు, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు శ్రీ మద్ది సుదర్శనం, శ్రీ డి. ఎస్. పటాడియా ప్రభృతులు సూచించారు.

గుంటూరు కిరణ రిటైల్ మర్చంట్స్ అసోసియేషన్ అయిదవ వార్షికోత్సవం సందర్భంగా నిన్న కొరిటిపాడు సత్రంలో జరిగింది. తొలుత శ్రీ పరి పులును సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు.

సైట్ ఫైనాన్సు కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మద్ది సుదర్శనం సభకు అధ్యక్షత వహిస్తూ ఉపన్యాసాలలో ఎక్కువ కావని, కార్యభారం వహించలేని, అహారంలో కల్తీ నిరోధక చట్టంవల్ల స్వల్ప దోషాలకు కూడా అధిక శిక్షను విధించి అవకాశం వున్నదని, ఈ చట్టానికి, ఇందులోని నిబంధనలకు సవరణల సూచనచేస్తును ఎవరికీ చాలాగా కాక రాష్ట్రం మొత్తం ఒకే మోడాలు దాన్ని నిర్వర్తించడం సమంజసమని, దీని గురించి వచ్చిన జరగడం అనవసరమని సూచించారు.

ముఖ్యఅతిథి శ్రీ డి. ఎస్. పటాడియా ప్రసంగిస్తూ, ఈనాడు వ్యాపారులు, ముఖ్యంగా కిరాణ వర్తకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అహారంలో కల్తీ నిరోధకచట్టం అవసరమే. అయితే అది ప్రజలకి ఇబ్బంది పెట్టేదంగా ఉండకూడదు. వారాలాంటివారు లేనివారు ఈ చట్టాన్ని తయారు చేయడంవల్ల ఈ చిక్కులు వచ్చాయి. అందువల్ల ఆ చట్టాన్ని సవరించవలసిన అవసరం ఏర్పడింది" అన్నారు.

52వ మంది పార్లమెంటు సభ్యులలో 12 మంది మాత్రమే విజయమైన వ్యాపార ప్రతినిధులు వున్నారని, ఈ సారి ఎన్నికలలో అయినా ఏ పార్టీకి చెందినవారినైన వర్తకుల సమస్యలను చెప్పడానికి నిజమైన ప్రతినిధులను ఎక్కువగా పంపుకోవలసిన అవసరం తమ అభిప్రాయం చెప్పారు.

ఆహార పదార్థాలలో ప్రభుత్వం అనుసరిస్తున్న అశాస్త్రీయమైన విధానం వల్ల పరిస్థితులు క్షీణిస్తున్నాయి. వ్యాపార రంగంలో ఎక్కువ ప్రమేయం తీవ్రవరిణామాలకు దారి తీస్తుంది. స్వేచ్ఛావ్యాపారాన్ని ప్రోత్సహించవలసిన ఎదిగివస్తుంది ఉక్కుపడ తాయని. ప్రభుత్వం ఇతరులో చేసిన తప్పులను సరిదిద్దుకోవాలి. వ్యాపారస్తులను ప్రోత్సహించవలసిన శ్రీ డి. ఎస్. పటాడియా కోరారు

శ్రీ తెలాకుల అయ్యన్న మాట్లాడినవిధం శ్రీ కె. రామయ్య ఇమ్యూనిస్టు. ఆహార కల్తీ నిరోధక చట్టంవల్ల ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న వర్తకులకు ఇదికంటాయి. 1954 సవరణవల్ల వారికి ఎంత సౌకర్యాలు పొందుతున్నాయని. నిన్నకొనే వ్యాపారస్తులు అనేక కష్టనష్టాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. "పాలిస్ పరిపాలనలో వర్తకుడు స్వతంత్రుడు. స్వతంత్ర భారతదేశంలో వర్తకుడు బానిస" అని శ్రీ నండిపాటి వెంకటనారాయణ వర్ణించారు.

తలూరిపత్తు అధ్యక్షులు శ్రీ పేడూరి నాగేశ్వరరావు, వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ మద్ది రంగనాథయ్య, కార్యదర్శి శ్రీ వేమూరి గురునాథం వ్యాపారహితాలు శ్రీ కొండవీటి నాగేశ్వరరావు, పురపాలక సంఘం మాజీ ఇంజినీరు డాక్టరు రాధాపూడి వెంకట సుబ్బారావు శ్రీ పచ్చి పులుసు సుబ్రహ్మణ్యం ప్రభృతులు వర్తకుల వివిధ సమస్యల గురించి సభలో ప్రసంగించారు.

శ్రీ మాజేటి సత్యనారాయణ కృతజ్ఞతావందనంతో వార్షికోత్సవం జయప్రదంగా ముగిసింది.

నూతన కార్యవర్గం

అసోసియేషన్ నిర్వహణ నిమిత్తం సభలో ఈ కింది వారిని నూతన కార్యవర్గంగా ఎన్నుకొన్నారు:

ప్రెసిడెంటు: శ్రీ యెజ్జు నాగేంద్రం. వైస్ ప్రెసిడెంటు: శ్రీ పచ్చపులను సాంబశివరావు సెక్రటరీ: శ్రీ యండ్రప్రగడ కోటేశ్వరరావు. జాయింటు సెక్రటరీలు: శ్రీ గోపగుంట్ల వెంకట సత్యనారాయణ, శ్రీ భ. రిశెట్టి వెంకటకోటేశ్వరరావు. ట్రెజరారు: శ్రీ గుడివాడ హనుమంతరావు, మరి 24 మంది సభ్యులు.



విజయవాడ కనకదుర్గ గుడిమెట్లు ఎక్కడానికి చేయూతగా పంపు కడ్డీలను ఏర్పాటు చేశారు దీనికి మొన్న లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ శ్రీ వాలెన్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

కర్నూలు జిల్లాలో పంటల పరిస్థితి

ఇటీవల వర్షాలవల్ల మెరుగైనట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, అక్టోబరు 4—సెప్టెంబరులో కురిసిన వర్షాలవల్ల ఈ ప్రాంతంలో పరిస్థితి మెరుగైంది, అలూరు, ఆలూరు కాలాలకు కావలసినంత జాగేనీరు లభ్యమైనది. కాని, జిల్లాలోని మైనర్ ఇరిగేషన్ పనులలో కావసినంత నీరు లేదు. విటికింద ఆయకట్టులకు తగినంతనీరు లభించలేదు.

మొత్తంమీద ఈ జిల్లాలో పంటల పరిస్థితి బాగానే వున్నది.

తుంగభద్రలో లెవెల్ కాల్వకు దీనం బరులో మరమ్మతుల నిమిత్తం మూసివేయవద్దని కలెక్టరీ శ్రీ రావు రాష్ట్రప్రభుత్వానికి సూచించారు. దేనివి నెలలలో ఈ కాల్వను మూసివేయాలని ఆయన కోరారు.

ఇరిగేషన్ బావుల త్రవ్వకం నిమిత్తం నీటి వనరులను గురించి అంచనా వేయడానికి మార్కాపూర్, ఎర్రగొండపాలెంలలో సర్వేలను జిల్లా వ్యవసాయ కాబాదికారి, భూమి తనఖాగ్యాలకి ప్రతిపాదులు 150 మంది కలిసి సంయుక్తంగా నిర్వహిస్తారు.

దోన్‌లోని పారిశ్రామిక శిక్షణ కేంద్రాన్ని మరొక సంవత్సరంపాటు కొనసాగించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్టు కలెక్టరు శ్రీ రావు తెలియజేశారు.

కాళహస్తిలో రేట్ పేయర్స్ అసోసియేషన్ ఎన్నిక

కాళహస్తి, అక్టోబరు 4 — స్థానిక రేట్ పేయర్సు అసోసియేషన్ ప్రథమ సర్వసభ్య సమావేశం శ్రీ ప్రసన్న వరదరాజ స్వామి ఆలయంలో శ్రీ పి. గోపాలయ్య అధ్యక్షతన జరిగినది. నూతన సంవత్సరానికి ఈ కింది పాలకవర్గాన్ని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ కె. భక్తవత్సలయ్య. ఉపాధ్యక్షులు: శ్రీయుతులు కె. శ్రీనివాసయ్యగారి పి. రాజగోపాల్. పి. గోపాలయ్య. కార్యదర్శి: శ్రీ కె. రామమూర్తి. సహాయకార్యదర్శి: శ్రీ డి. మీరయ్య. కోశాధికారి: శ్రీ పి. ఆర్. కృష్ణస్వామి మొదలి మరికొందరువర్యులు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యుల బృందం దేశ పర్యటన

అధిక సంఖ్యాకులు వైదొలగినారట

న్యూఢిల్లీ, అక్టోబరు 4—

ఎ. ఐ. సి. సి ఆమోదించిన దశసూత్ర ప్రణాళికకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించే నిమిత్తం దేశంలో పర్యటనకు బయలుదేరిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యుల బృందం నుంచి అధిక సంఖ్యాకులు ఏదో ఒక కారణంపై తప్పుకొన్నందున, బృందం పర్యటన ప్రస్తుతం సంకట పరిస్థితిలో పడింది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో నిన్న సాయంత్రం ఇక్కడి వ్యక్తిగతవారు జరిపిన సుదీర్ఘ సమావేశంలో ఈ విషయం వెల్లడైనది.

ఒక ఎళ్ళకు శ్రీ కామరాజ్ సమాధానమిస్తూ, బృందం సభ్యులు ఎవరి అదేశం మేరకు పర్యటనకు బయలు దేరారన్నది అప్రస్తుతమైన విషయమని. ఎ. ఐ. సి. సి. ఆమోదించిన కార్యక్రమాన్ని ప్రచారం చేయడం ప్రతిపార్లమెంటు సభ్యుని కర్తవ్యమని అన్నారు.

బృందం కార్యక్రమం గురించి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు లేఖలు వ్రాయడానికి ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ఎందుకు నిరాకరించారని ప్రశ్నించగా, ఈ బృందం పర్యటనను ఎ. ఐ. సి. సి. ఏర్పాటు చేయలేదని ప్రధాన కార్యదర్శి తరఫున చెప్పినట్టు శ్రీ కామరాజ్ తెలియజేశారు.

దేశంలో పర్యటించి బృందం పర్యటన కార్యక్రమం రూపొందించుకొన్న ఈ బృందానికి ప్రాధాన్యతనివ్వడం ప్రోత్సాహం లభించలేదు.

ఎ. ఐ. సి. సి. లోగా బృందంలో తమ పర్యటన కార్యక్రమాలకు సభ్యులు ఏర్పాట్లు గావించారు. బృందంలోని ఇద్దరు ఎ. ఐ. సి. సి. సహకారాన్ని అర్థించగా, సభ్యులు తమకు తాముగా సభ్యులను ఎంపికచేసుకున్నారే లేదా కేంద్రప్రభుత్వ [illegible] పెట్టుకున్నదో [illegible] శ్రీ సాదిక్ అలీ కోరడం జరిగింది.

పి. సి. సి. లను సంప్రతించి తమ పర్యటన కార్యక్రమాన్ని పార్లమెంటరీ పార్టీ సభ్యుల బృందం నిర్ణయించుకున్నదే లేదిది తమకు తెలియదని కూడా శ్రీ సాదిక్ అలీ చెప్పారట.

బృందం పర్యటన కార్యక్రమం తమకు వీలుగా లేదని, కొందరు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులు పార్టీ నాయకులు రాలు శ్రీమతి ఇందిరాగాంధీకి లేఖ వ్రాశారు. తాము దేశంలో పర్యటనకు వెళ్ళదలచినప్పుడు ఇదేవిధమైన సౌకర్యాలను సమకూర్చాలని కూడా వారు ప్రధానిని కోరారట.

ఎ. ఐ. సి. సి లో సంప్రతించి, పర్యటనకు వెళ్ళ వలసిందిగా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టి కార్యదర్శులతో సహా బృందంలోని కొందరు సభ్యులకు శ్రీమతి ఇందిరా గాంధి చెప్పినట్టు తెలుస్తున్నది.

ప్రధాని సలహా వల్ల బృందంలోని కొందరు సభ్యులు విరక్తాహం చెందు. బృందం నుంచి తాము తప్పుకొనడం మంచిదని భావించినట్టు తెలుస్తున్నది.

ఈ పర్యటనను కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీగాని లేదా ఎ. ఐ. సి. సి. గాని ఏర్పాటు చేస్తేనే తప్పు. కొందరు సభ్యులు పర్యటనకు కొరి కొన్ని సదుపాయాలను పార్టీలోనికి కొన్ని వరాల సభ్యులు కూడా కోరగల అవకాశమున్నదని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోని ఒక వర్గీయులు అభిప్రాయ పడుతున్నారు.

దీనివల్ల అవసరమైన వివాదాలు ఏర్పడవచ్చునని వారు భావిస్తున్నారు.

అయినప్పటికి ఈ బృందం తన కార్యక్రమం గురించి వివిధ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు లేఖలు వ్రాసింది.

బహిరంగ సభలు, ఇతర కార్యక్రమాలకు ఎప్పుడు గావించాలని కూడా వారు పి. సి. సి. లను కోరడం జరిగింది. అయితే ఆ లేఖలకు అనుకూలంగా మహారాష్ట్ర, తమిళనాడు పి. సి. సి. లనుంచి మాత్రమే సమాధానాలు వచ్చాయి.

లక్నోలోవున్న యిటీకాంగ్రెసు కమిటీని సంప్రతించాలని ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కమిటి సూచించింది.

ఈ బృందం జైపూరు వచ్చినప్పుడు బహిరంగ సభను సిటికాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేసింది.

క్రీడాభిరామం

ఆసియా బాస్కెట్‌బాల్ పోటీలు:

మెక్సికో ఒలింపిక్ గేమ్సుకు ఫిలిప్సైన్స్, కొరియాల ఎన్నిక

-ఇండియాకు ఆరవస్థానం

సియోల్, అక్టోబరు 4—

ఇక్కడ జరిగిన ఆసియా బాస్కెట్ బాల్ టోర్నమెంటులో ప్రథమ, ద్వితీయ స్థానాలలో గెలుపొందిన ఫిలిప్సైన్స్ దక్షిణ కొరియాలు, వచ్చే సంవత్సరం జరుగనున్న మెక్సికో ఒలింపిక్ గేమ్సులో ఆసియా తరపున పాల్గొంటాయి.

ఆసియన్ బాస్కెట్‌బాల్ టోర్నమెంటులో ఇండియాకు అరవస్థానం మాత్రమే లభించింది. ఫిలిప్సైన్స్ కొరియా, జపాన్‌లు మొదటి మూడుస్థానాలు గెలుచుకున్నాయి

ఇండోనేసియా చైనాలకు నాల్గవ, అయిదవ స్థానాలు లభించాయి.

థాయిలాండ్, మలేసియా, హాంగ్‌కాంగ్ సింగపూరులకు ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదవ స్థానాలు లభ్యం చేసుకొన్నవి.

ఎక్కువ పాయింట్లను స్కోరు చేసిన వారిలో ఇండియాకు చెందిన ఖుషీరామ్‌కు ద్వితీయ స్థానం లభించింది. అతడు 222 పాయింట్లను సాధించాడు.

ప్రథమ స్థానం గెలుచుకొన్న ఇండోనేసియా అతడు సోనీ హెన్‌డ్రాన్ 233 పాయింట్లను స్కోరు చేశాడు.

విజయవాడలో జి.సి.సి. జూనియర్ క్రికెట్ టోర్నమెంట్

నేడే ప్రారంభం

విజయవాడ, అక్టోబరు 4— టి. వి. రామయ్య మెమోరియల్ ట్రోఫీ గాంధీనగర్ క్రికెట్ క్లబ్ జూనియర్ క్రికెట్ టోర్నమెంట్ అయిదవ తేదీ ఉదయం ప్రారంభమౌతాయి.

అయిదవ తేదీన రైజింగ్ స్టార్ క్రికెట్ క్లబ్, యంగ్‌స్టర్స్ క్రికెట్ క్లబ్ పోటీలో పాల్గొంటాయి. ప్రెండ్స్ క్రికెట్ క్లబ్‌కు, లారీ క్రికెట్ క్లబ్‌కు అంపశేదీన పోటీ జరుగుతుంది.

ఏడవ తేదీన ఎవర్ గ్రీన్ క్రికెట్‌క్లబ్ విజ్జీ క్రికెట్ క్లబ్‌కు మధ్య మ్యాచ్ జరుగుతుంది. తొమ్మిదవ తేదీన నెహ్రూ మెమోరియల్ క్రికెట్ క్లబ్, గుంటూరు పట్టాభిపురం క్రికెట్ క్లబ్‌లమధ్య పోటీ జరుగుతుంది.

విశాఖపట్నంలో 'ఎ' డివిజన్ క్రికెట్ లీగ్ పోటీలు

ఎ. వి. ఎన్ కాలేజీపై మెడికల్ కాలేజి విజయం

విశాఖపట్నం, అక్టోబరు 4— ఇక్కడ నిన్న జరిగిన "ఏ డివిజన్ డిస్ట్రిక్టు క్రికెట్ లీగ్‌లో ఆంధ్ర మెడికల్ కాలేజీ జట్టు ఎ. వి. ఎన్. కాలేజీపై 99 పరుగులతో ఘనవిజయాన్ని సాధించింది. వెంకటేశ్ ప్రదర్శించిన ప్రతిభవల్ల మెడికల్ కాలేజికి ఈ విజయం లభించింది.

స్కోరు వివరాలు:

ఆంధ్ర మెడికల్ కాలేజి: ఆరు వికెట్లకు 117 (వెంకటేశ్ 64 నాటౌట్, ఖాన్ 45) ఎ. వి. ఎన్. కాలేజి 78 (జ్వార్ 24 పురుషోత్తం 20, వెంకటరమణ్ అయిదు వికెట్లకు 21)

మెట్రో క్రికెట్ క్లబ్: 107 (వి. టి. రాజు 24. ఆనందరావు అరు వికెట్లకు 41, భయంకర్ మూడు వికెట్లకు 29). పోర్టు క్రికెట్ క్లబ్: 71 (ఆర్. ఎ. గుప్తా ఏడు వికెట్లకు 23).

ఆగ్నేయ రైల్వే: 76 (మురళీధర్ 22 సత్యదేవ్ మూడు వికెట్లకు23, సత్యప్రసాద్ మూడు వికెట్లకు 18) సెంట్రల్: నాలుగు వికెట్లకు 79 (సత్యదేవ్35).

సెంట్రల్ కి xi పరాజయట్టు శ్రీకాకుళం జిల్లా x జట్టుపై 105పరుగులతో ఓడిందింది.

స్కోరు: సెంట్రల్: ఏడు వికెట్లకు 166 (వెల్లేర్డు(నాట్‌ఔట్) 41, సత్య ప్రసాద్ 40. సుబ్బారావు 20 రాజు 20 నాటౌట్. శంకర్ నాలుగు వికెట్లకు 31.

శ్రీకాకుళం జిల్లా XI: 55 (నంతులు మూడు వికెట్లకు 13 సత్య ప్రసాద్ నాలుగు వికెట్లకు 22.అమ్మతే మూడు వికెట్లకు ఏడు).

ఆగ్నేయ రైల్వేజట్టుకు ఫుట్‌బాల్ టైటిల్

నిన్న సాయంత్రం రామానుజ క్లబ్, ఆర్ అప్పులస్వామి స్మారకార్థం నిర్వహించిన నాలుగో ఫుట్‌బాల్ టోర్నమెంటులో ఆగ్నేయ రైల్వేజట్టు 2.0 స్కోరుతో పోలార్ సార్‌ను ఓడించి టైటిలను కైవసం చేసుకొన్నది. రాఫుప్, యూసఫ్‌లు ఈ రెండు పాయింట్లను స్కోరు చేశారు.

శ్రీమతి అబిద్ హుస్సేన్ విజేతలకు బహుమానాలను పంచిపెట్టారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. విశ్వనాథం ఈ టోర్నమెంటును ప్రారంభించారు.

అమలాపురంలో తరచుగా టెలిగ్రాఫ్ లైన్లకు అవరోధం

అమలాపురం, అక్టోబరు 4 — టెలిగ్రాఫ్ లైన్లకు తరచుగా అంతరాయం కలుగుతుండడంవల్ల ప్రజలు చెప్పలేనంత విసిగి తమైన అసౌకర్యాలకు లోనవుతున్నారు.

చెడిపోయిన లైన్లను బాగుచేసేవరకు అవసరమైన టెలిగ్రాములను, ముఖ్యంగా పత్రికా ప్రతినిధులు పంపే టెలిగ్రాములను కూడా రోజులతరబడి నిలిపివేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఎన్ని పర్యాయాలు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకున్నది.

దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం నష్టమే గాక, ప్రజలకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతున్నది.

పంజాబ్ కార్మిక మంత్రి శ్రీ కిషన్‌లాల్ అక్టోబర్ రెండవ తేదీన మాట్లాడుతూ తమ రాష్ట్రంలో ప్రస్తుతం పారిశ్రామిక శాంతి నెలకొల్పుతున్నదని ప్రకటించినట్టు న్యూఢిల్లీ వార్త.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబరు 4—

వెండి 1 కిలోగ్రాము	376.00
" 10 గ్రాములు	3.85

ధాన్యం

అక్కులు	31.13
వెంబర్లు	37.13

బియ్యం

అక్కులు	66.50
వెంబర్లు	78.02

అపరాలు

కందులు	155.00
మినుములు	170.00
పెసలు	133.00
శనగలు	200.00
వేరుశనక్కాయ	110.38
వేరుశనగ పప్పు	172.50
వేరుశనగ నూనె	337.10

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	500.00
పాలకొల్లులో	490.00
అమలాపురంలో	450.00

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, అక్టోబరు 4—

వేరుశనగ నూనె	321.00
వేరుశనగ పిండి	40.00
వేరుశనగపప్పు	125.00
ఆముదపు నూనె	290.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాదు అక్టోబరు 4—

(శ్రీ కె. అయ్యప్పకాస్రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. ఫోన్: నెం. 43939)

[ధరలు 100 కె. జి. లకు]

నువ్వు	252.00	270.00
కందులు	160.00	165.00
కందులు (తిన్నవి)	140.00	155.00
పెసలు	147.00	143.00
మినుములు	165.00	163.00
శనగలు	200.00	215.00
ఉలవలు	66.00	72.00
వత్తి గింజలు	66.00	67.00
వలకు నూనె	33.75	—
పెద్ద కందిపప్పు	230.00	237.00
చిన్న కందిపప్పు	210.00	220.00
మినపపప్పు	247.00	250.00
పెసరపప్పు	190.00	197.00
వేరుశనగపప్పు	237.00	238.00
ఇలాతికాయ	65.00	85.00
ధనియాలు	160.00	160.00
శనగపప్పు	210.00	2 5.00
పల్లం	190.00	220.00
మిర్చి	250.00	290.00
పంతపండు	210.00	227.00
ఉల్లిగడ్డలు	26.00	31.50
గోధుమలు [బస్తి]	140.00	143.00
తునుములు	94.00	96.00
నువ్వులు [తెల్లవి]	155.00	168.00
ఎర్ర గోధుమలు	120.00	130.00
మక్క గోధుమలు	154.00	155.00
ఇలాతి పలుకులు చిన్నవి	1[illegible].00	138.00
ఇలాతి పలుకులు పెద్దవి	185.00	190.00
ఆముదాలు	126.00	127.00
తైదులు	66.00	69.50

మంగళగిరిసమీప లారీ ప్రమాదం

ఒక వ్యక్తి దుర్మరణం

మంగళగిరి, అక్టోబరు 4—ఇక్కడి ట్రంక్‌రోడ్డుపై రెండు రోజుల క్రితం విజయవాడ నుంచి వస్తున్న ఒక లారీ ఎగిరి పెదవడ్లపూడికి చెందిన ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు.

లారీ తోలావడిది, శవాన్ని పోస్టుమార్టంకు పంపారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఓ.బి.యస్ ఫిలిమ్సు
ప్రైవేటు మాష్టారు
నిర్మాత: రచన: సంగీతం:
కె. విశ్వనాథ్ బి.ఎస్.సి. * ముళ్లపూడి వెంకటరమణ * కె. వి. మహాదేవన్.
మద్రాసు — క్రౌన్‌లో 6-10-67 విడుదల



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2 Editor: Narla Venkateswararao